- దళిత, గిరిజన, మైనారిటీలపై దాడులను ఖండిస్తూ
- జనగణనలో కులగణన చేపట్టాలని కోరుతూ
- 18న సిపిఐ ఆందోళనలు జయప్రదం చేయండి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాధ రెడ్డి

సామాజిక న్యాయం - ఆత్మగౌరవం కోసం

..మెయిన్‌లో




విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం, 11 నవంబర్ 2025 | 8 పేజీలు

డబుల్ ఇంజన్ సర్కార్లే.. అభివృద్ధి శూన్యం

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: రాష్ట్రంలో దేశంలో రెండు చోట్ల డబల్ ఇంజన్ సర్కార్లేనని కానీ ఎక్కడ అభివృద్ధి మాత్రం లేదని సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నూతన రాష్ట్ర కార్యదర్శిగా గుజ్జుల ఈశ్వరయ్య ఎన్నికైన సందర్భంగా స్థానిక ఎన్జీవో హెూం నందు ఆత్మీయ సమావేశం సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి మహేష్ అధ్యక్షతన జరిగింది. ముందుగా బంగ్లా సర్కిల్ వద్ద స్వాగతం పలికి ర్యాలీగా ఎన్జీవో హెూం వరకు రావడం జరిగింది. ఆత్మీయ కలయిక సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో, దేశంలో తెలుగుదేశం జనసేన, వైసీపీ భుజస్కందాలపై పాలిస్తున్న డబల్ ఇంజన్ సర్కార్ ఉన్నప్పటికీ రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని రాష్ట్రానికి నిధులు తీసుకో రావడంలో పూర్తిగా విఫలమైపోయారని ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3000 ఇస్తానన్న మాట నేటికీ నెరవేరలేదని ఉద్యోగుల కల్పన చేస్తామని చేస్తున్నామని పదేపదే చెప్పుకుంటున్న ఇంతవరకు ఉద్యోగ కల్పన కోసం ఏ పరిశ్రమలు తెచ్చారో చెప్పాలని ఆయన అన్నారు.

..మెయిన్‌లో

చదివేరా అన్నిటికీ మూలం

- విద్యా మార్గాన వెళితేనే విజ్ఞాన భారతి
- విద్యా వికాసానికి ప్రభుత్వాల ప్రాధాన్యత
- నేడు జాతీయ విద్యా దినోత్సవం

విద్య అనేది కేవ లం పుస్తకాల పాఠం కాదు. మనిషిని మని షిగా తీర్చిదిద్దే సాధనం. జ్ఞానంతోనే అభివృ ద్ధి సాధ్యమని, విద్య ద్వారానే సమాజం సమగ్రంగా ఎదగగలదని ప్రతీ తరానికి గుర్తుచేసే రోజు ఇవాళ ం జాతీయ విద్యా దినోత్సవం. ఈ దినోత్సవాన్ని ప్రతి సంవ త్సరం నవంబర్ 11న జరుపుకుంటారు. భారతదేశ తొలి ఉపరాష్ట్రపతి, రెండవ రాష్ట్రపతి, మహాన్ పండితుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్క రించుకొని ఈ దినాన్ని విద్యా దినోత్సవంగా పాటిస్తున్నారు. ఆయన దేశానికి మొదటి విద్యామంత్రిగా వ్యవహరించి, స్వతంత్ర భారత్‌లో విద్యా వ్యవస్థకు పునాది వేశారు. విద్యను సామాజిక సమానత్వానికి చిహ్నంగా చూశారు.

- విశాలాంధ్ర-పులివెందుల

విద్యా వికాసం - పభుత్వాల ప్రాధాన్యత

"అందరూ చదవాలి - అందరూ ఎదగాలి" అన్న నినాదంతో దేశ వ్యాప్తంగా అనేక ప్రభుత్వాలు విద్యా రంగంలో సంస్కరణలు తీసుకొచ్చాయి. 1948లో కొఠారి కమిషన్ నుంచి 1986లో వచ్చిన జాతీయ విద్యా విధానం వరకు, ఆ తర్వాత 2020లో రూపుదిద్దుకున్న కొత్త జాతీయ విద్యా విధానం వరకు విద్యా రంగం మార్పు దిశగా నడుస్తూనే ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో బడిబాట, నాడు-నేడు, మనబడి వంటి కార్యక్రమాలు విద్యా ప్రమాణాల పెంపుకు సంకేతాలు. బడుల్లో డిజిటల్ పరికరాలు, ఇంగ్లీష్ మీడియం బోధన, విద్యార్థి స్నేహపూర్వక వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం కొత్త మార్గాలను అన్వేషిస్తోంది.

సామూహిక భాగస్వామ్యానికి ప్రతీక

ప్రతి ఊరు, ప్రతి బడిలో విద్యా ఉత్సవాల్లా జరుపుకునే "చదువుల పండుగ" కార్యక్రమం ద్వారా ప్రభుత్వం సమాజాన్నీ, తల్లిదండ్రులనూ విద్యా ప్రక్రియలో భాగస్వాములను చేస్తోంది. విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడం, వారిలో స్ఫూర్తి నింపడం ఈ కార్యక్రమం లక్ష్యం.

వాస్తవం మాత్రం చేదే...

విద్యకు ప్రాధాన్యం పెరుగుతున్నా, ఇంకా వేలాది పిల్లలు బడి ముంగిట ఆగిపోతు న్నారు. కూలీ పనుల్లో, పొలాల్లో, ఇటుక భట్టీలలో చిన్నారుల శ్రమ కొనసాగుతూనే ఉంది. పేదరికం, అవగాహన లోపం, మౌలిక సదుపాయాల కొరత ఇవన్నీ కలిసి బాల్యాన్ని బంధిస్తున్నాయి. విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని, సమాజంలోని ప్రతి మూలకూ ఆ వెలుగు చేరాలని మౌలానా ఆజాద్ కలగన్నారు. ఆ కల నిజం కావాలంటే ప్రతి తల్లిదండ్రి, ఉపాధ్యాయుడు, ప్రజాప్రతినిధి తమ బాధ్యతను నెరవేర్చాలి. చదువుల పండుగలు, అవగాహన కార్యక్రమాలు ఒక ఆరంభం మాత్రమే ప్రతి బాలుడు బడిలో ఉండే వరకు అది పూర్తి కాలేదన్నది వాస్తవం.

మోస్ట్ వాంటెడ్ హంతకుడి అరెస్ట్

విశాలాంధ్ర-మదనపల్లి: ఆంధ్రప్రదేశ్‌లో హత్యలు, దోపిడీలు, ఎర్రచందనం, గంజాయి, స్మగ్లింగ్ వంటి 1 కేసుల్లో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్‌గా ఉన్న హంతకుడు సుల్తాన్‌తో పాటూ అతడి ముఠాను పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు.

..మిగతా 2లో

తల్లి చేతిలో కొడుకు హత్య

విశాలాంధ్ర-బికొత్తకోట: మండలంలో హృద య విదారక ఘటనలో ఓ తల్లి తన స్వంత కొడుకును చంపిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. కుటుంబ సమస్యల నేప థ్యంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు పోలీ సులు ప్రాథమికంగా గుర్తించారు. దర్యాప్తు చేపట్టారు.మృతుడు తల్లి శ్యామలమ్మ కొడుకు జై ప్రకాష్ రెడ్డి మధ్య తరచూ ఆస్తి తగాదా లు జరుగుతుండేవని స్థానికులు తెలిపారు. ఆగ్రహానికిలోనైన తల్లి తనక్ టమోటా మార్కె ట్కి తీసుకుపోయే డ్రైవర్ను ప్రవహించి ఆరు లక్షల రూపాయలు సుపారీ ఇస్తానని నా కొ డుకుని చంపేయాలని తెలపడంతో ఆ డ్రైవ ర్‌తో పాటు మిగిలిన ఏడు మంది ఈ హత్య కేసులో పాల్గొనడం జరిగింది.ఈ ఘటనతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. తల్లి చేత కొడుకు హతమవడం పట్ల ప్రజలు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. హత్య చేసిన ఎనిమిది మందిని సోమవారం రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

క్రికెటర్ శ్రీచరణి ఘన సన్మానం..

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: భారత మహిళక్రికెటర్ శ్రీ చరణికి సోమవారం ఘన సన్మానం ల భించింది. శ్రీచరణి తండ్రి ఆర్టిపిపి ఉద్యోగి కావడంతో పరిశ్రమ కాలనీలో నివాసం ఉంటున్న విషయం తెలిసిందే. ప్రపంచ కప్ పోరులో కీలక పాత్ర పోషించిన శ్రీచరణి ఆర్‌టిపిపి చేరుకున్న నేపథ్యంలో మాజీ ఎంపీటీసీ నాగమణి, ఏపీ పవర్ జనరేటింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ సెక్రటరీ రమణయ్య వారి నివాసానికి వెళ్లి శ్రీచరణిని దుశ్శాలువలు పూలమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందజేశారు. పరిశ్రమ అధికారులు, ఉద్యోగులు, కార్మికులు శ్రీచరణిని అభినందించారు.

నాణ్యమైన పరిష్కారం చూపాలి

- జాయింట్ కలెక్టర్ అధితి సింగ్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జాయింట్ కలెక్టర్ అధితి సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తోపాటు డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అధితి సింగ్ మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు.. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.

..మిగతా 2లో

కలికిరిలో
అనుమానాస్పద వ్యక్తి మృతి

విశాలాంధ్ర-కలికిరి: మండలంలోని ఇంది రమ్మ కాలనీ సమీపంలోని ఒక తోపులో సో మవారం ఉదయం ఒక వ్యక్తి అనుమానా స్పద స్థితిలో మృతి చెంది ఉండడాన్ని స్థాని కులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. అయితే మృతుడు ఇందిరమ్మ కాలనీలో ఉండే ముల్లంగి రమేష్ (55)గా గుర్తించారు. అయితే రమేష్ అతిగా మద్యం సేవించి మృతి చెందాడా, లేక పాత కక్షల వల్ల ఎవరైనా ఏమైనా చేశారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాణస్వీకారాలు రేపు

విశాలాంధ్ర-కలికిరి: నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్లు, గ్రామకమిటీ అధ్యక్షులు, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, బూత్ కన్వీనర్ల ప్రమాణస్వీకారం చేయనున్నట్లు టిడిపి కా ర్యాలయం నుంచి ప్రకటన వెలువడింది. పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్ రెడ్డి నివాసం కలికిరి మండలం నగిరిపల్లిలో మంగళవారం ఉదయం ఈ కార్యక్రమం జరగనున్నట్లు పేర్కొన్నారు. నియోజకవ ర్గంలోని ఏఎంసీ ఛైర్మన్‌లు, డైరెక్టర్లు, సిం గల్ విండో ఛైర్మన్‌లు, సర్పంచులు, ఎంపీ టీసీలు, హాజరుకావాలని పిలుపునిచ్చారు.

స్వదేశీ వస్తువులను ప్రోత్సహిద్దాం

విశాలాంధ్ర-పెద్దతిప్పసముద్రం: స్వదేశీ వస్తువులను ప్రోత్సహిద్దాం కార్యక్రమాన్ని బి జెపి నాయకులు ఇంటింటి ప్రచారం ప్రారం భించారు. మండల నాయకులు మల్లెం శివ ప్ప, కొత్తకోట శ్రీకాంత్ గ్రామంలో ఇంటిం టికి, దుకాణాలు, బస్టాండు, రచ్చబండల వద్ద ఆపరేషన్ సింధూర్ భారత సైన్యం సరిహద్దులను దాటి స్వదేశీ పరిజ్ఞానంతో దేశాన్ని కాపాడటమే కాకుండా శత్రువులను కోలుకోలేని విధంగా దెబ్బతీసింది. మన మందరం స్వదేశీ మంత్రంతో భారత ఆర్థిక వ్యవస్థను ప్రతిష్టపరిచి భారత దేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా నిర్మాణం చేసేందుకు ప్రజలందరూ కలిసి రావాలన్నారు. శంకర, రెడ్డప్ప, రామకృష్ణ పాల్గొన్నారు.

వరి కొనుగోలు
కేంద్రం ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-నందలూరు: మండలంలో ప్రధానమైన సమస్య అయినటువంటి వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ఈ వరి కొనుగోలు కేంద్రం లేకపోవడం వలన రైతులు దళారులకు తక్కువ రేటుకే వరి ధాన్యాన్ని అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిం దని అలా అమ్ముకోవడం వలన రైతులు చా లావరకు నష్టపోవడం జరుగుతుందని కావు న త్వరితగతిన నందలూరు మండలంలో వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరడం జరిగినది. వైసిపి సిద్దవరం గోపి రెడ్డి, త్రినాద్ యాదవ్, మల్లికార్జునరెడ్డి, అజీ జ్, సుబ్బారామిరెడ్డి, నరసింహ రెడ్డి, పాటూ రు నరసింహ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, జగదీ శ్వర్ రెడ్డి, సోమిశెట్టి ప్రభాకర్, పాటూరు మోహన్ రెడ్డి, నాగసుబ్బయ్య, విజేయుడు, గుణ యాదవ్, భాస్కర్ యాదవ్, ఇబ్బు భాయ్, మధు యాదవ్, పల్లె గ్రీష్మంత్ రెడ్డి, గంగినాయుడు, కాకి చంద్ర, మోడపోతుల సుధాకర్, ముమ్మడిశెట్టి సుధాకర్, మహబూబ్ బాషా,పనతల గంగయ్య, మహిళా అధ్యక్షురాలు మాధవి, వాణిశ్రీ, లక్ష్మీదేవి, దేవి, తదితరులు పాల్గొన్నారు.

మోస్ట్ వాంటెడ్ హంతకుడి అరెస్ట్

మొదటి పేజీ తరువాయి

నిందితుల అరెస్టుకు సంబంధించి జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, డిఎస్పీ మహేంద్ర ఆదేశాలతో ఒకటో పట్టణ సీఐ మహమ్మద్ రఫీ తెలిపిన వివరాల మేరకు.. మదనపల్లె పట్టణం, దేవ ళం వీధికి చెందిన సుల్తాన్, రబ్బాని, సాదిక్, ఆసిఫ్, మౌలా లు ఆగస్టు15న అంగళ్ళులో కూలీపని చేసుకుంటూ జీవనం సాగించే వెస్ట్ బెంగాల్‌కు చెందిన యువకుడు షేక్ ఖదీర్ ను హత్య చేసి 16వ తేదీన మదనపల్లె మండలం, సీటీఎం రైల్వే ట్రాక్ పై పడేశారు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు ఎస్పీ ఆదేశాల మేరకు మూడు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు సాగించారు. గంజాయి సరఫరా నేపథ్యంలో వెస్ట్ బెంగాల్ యువకుడు ఖదీర్ ను సుల్తాన్ అతని మురా సభ్యులు రబ్బాని, సాదిక్, ఆసిఫ్, మౌలాలు అత్యంత దారుణంగా కొట్టి చంపార ని దర్యాప్తులో తేలడంతో వారిని అరెస్ట్ చేశా రు. వీరితో పాటూ హత్య సమయంలో ఉప యోగించిన ఇతియోస్ కారును సీజ్ చేశారు.

సుల్తాన్‌పై పీడీ యాక్ట్ సిఫారసు

సుధీర్ఘ నేర చరిత్ర కలిగి, హత్యలు, దోపిడీలు, స్మగ్లింగ్, ఎర్రచందనం, గంజాయి వంటి 18 కేసుల్లో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ గా ఉన్న సుల్తాన్‌పై పీడీ యాక్ట్ నమోదు చేసేందుకు ఎస్పీకి సిఫారసు చేస్తున్నట్లు డీఎస్పీ మహేంద్ర తెలిపారు.

నాణ్యమైన పరిష్కారం చూపాలి

మొదటి పేజీ తరువాయి

క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాల న్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధి కారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు. పిజి ఆర్ఎస్‌లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలి. జిల్లా అధికారులు మీకు వచ్చిన అర్జీలను సమయం కేటాయించి రివ్యూ చేయాలన్నారు. ఎవరైనా అర్జీలపై నిర్ల క్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు.అలాగే అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ లేకుండా చూడాలన్నారు.అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరిం చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఓబులమ్మ, డీఆర్డీఏ పీడీ రాజ్యలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పంచాయతీ నిధులను డ్రా చేసుకోనుటకు అనుమతి ఇవ్వాలి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: కేంద్ర ప్రభు త్వం పంచాయతీల కు 15 ఫైనాన్స్ నిధులను, జనరల్ ఫండ్ నిధులను 40 రోజుల క్రితం పంచాయతీలకు విడుదల చేసింది. అన్నమ య్య జిల్లాలో మిగతా నియోజకవర్గం సంబం ధిత అధికారులు గ్రామపంచాయతీ సర్పంచ్లకు డ్రా చేసి ఇచ్చారని కేవలం రాయచోటి నియో జకవర్గంలోని రాయచోటి, గాలివీడు, చిన్న మండెం, రామాపురం, సంబేపల్లి లక్కిరెడ్డిపల్లి మండలాలలోని సర్పంచులకు నిధులను డ్రా చేసుకునే అధికారాలు ఉన్న సంబంధిత ప్రభు త్వ అధికారులు చొరవ చూపలేదని ఈ సం దర్భంగా వినతిపత్రం జిల్లా డిఆర్ఓ మధు సూదన్ రావుకు అందించారు. ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నిక కాబడిన సర్పంచులు, గ్రామం లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు సొంత ని ధులతో అభివృద్ధి చేయడమే కాకుండా, ప్రజ లకు తాగునీటి అవసరాలు, గ్రామలలో వీధి లై ట్లు, పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్యం పను లు చేయుటకు ప్రభుత్వం నిధులు సమయా నికి ఇవ్వకపోయినా అప్పులు చేసి ప్రజలకు అవసరాలు తీర్చి గ్రామాలను అదుకొన్న గ్రామ ప్రథమ పౌరులకు బిల్లులు రాకుండా కొంత మంది నియోజకవర్గ అధికారులు, అధికార పార్టీ నాయకులు అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారుఅని జిల్లాలోని పలువురు సర్పంచులు ఈరోజు జిల్లా కలెక్టర్ ఆఫీసులో గ్రీవెన్స్ లో డిఆర్ఓ మధుసూదన్ రావు ను కలసి వివరించారు. సర్పంచులు మాట్లాడుతూ నియోజకవర్గంలోని గ్రామపంచాయతీలలో విద్యుత్ బిల్లులు,వీధిలైట్ల బిల్లులు, గ్రీన్ అంబా సిడర్లకు గౌరవ వేతనం ఇవ్వడానికి మేము అధికారులకు సహకరించినాము అయినప్ప టికీ తాము గ్రామంలో వివిధ పనులకు ఖర్చు చేసిన నిధులను డ్రా చేసుకొనుటకు అధికా రులు సహకరించలేదని వారు ఆయన దృష్టి కి తీసుకెళ్లారు. సర్పంచుల మొర ఆలకించి తమకు న్యాయం చేకూర్చాలని వారి సందర్భ ంగా ఆయనను కోరారు.ఈ విషయం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తో డిపిఓ రాధమ్మ దృష్టికి తీసుకెలతానని ఆయన నియోజకవర్గం లోని సర్పంచులకు హామీనిచ్చారు.

మన డబ్బులు- మన లెక్కలు యాప్‌పై అవగాహన

విశాలాంధ్ర-వేముల: వేముల మండలం స్థానిక శ్రీ శక్తి భవన్ నందు మన డబ్బులు మన లెక్కలు అప్ వినియోగించు విధానం పైన గ్రామ సమాఖ్య అసిస్టెంట్లకు మరియు ఈనారీలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆంజనేయులు మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలలో ఆర్థిక లావాదేవీలను పారదర్శకంగా సమగ్రంగా డ్వాక్రా మహిళలు టెక్నాలజీ ఉపయోగించి వారి మొబైల్ లో మన డబ్బులు మన లెక్కలు అనే అప్ ను ఇన్స్టాల్ చేసుకుని డ్వాక్రా మహిళలు చెల్లిస్తున్న పొదుపులు, అప్పు డబ్బు కంతుల వివరాలను సమగ్ర సమాచారాన్ని తెలుసుకునే అవకాశం ఉందని తద్వారా సంఘంలో జరిగే ఆర్థిక అవకతవకలు నివారించవచ్చని వివరించారు. డ్వాక్రా సంఘం చెల్లించే బ్యాంకు లింకేజీ రుణాలు శ్రీనిధి రుణాలు ఉన్నతి రుణాలు, డ్వాక్రా సంఘాల అంతర్గత అప్పులు సామాజిక పెట్టుబడినిధి రుణాల వివరాలు ఎప్పటికి అప్పుడు మొబైల్ లోనే సమగ్ర సమాచారం అందుబాటులో ఉంటుందని, తద్వారా సంఘ సభ్యుల మధ్య ఆర్థిక నిధులకు సంబంధించి ఆర్థిక అవగాహన పెంపొంది సంఘం పటిష్టంగా తయారు కావడానికి మన డబ్బులు మన లెక్కలు యాప్ దోహదపడుతుందని తెలిపారు. తదనంతరం కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ లు అశ్వని, అమ్మాజాన్‌లు మన డబ్బులు మన లెక్కలు అప్ వినియోగించు విధానం పైన ఈనారీలకు గ్రామ సమాఖ్య అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామ సమాఖ్య అసిస్టెంట్‌లు ఈ నారీల సహకారంతో ప్రతి డ్వాక్రా మహిళ తన మొబైల్ లో అప్ ఇన్స్టలేషన్ చేసి అప్ వినియోగించు విధానాన్ని గ్రామాలలో వివరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షులు శ్రీలక్ష్మి, కార్యదర్శి రజిత కమ్యూనిటీ కోఆర్డినేటర్ల జ్యోతి జైపాల్ గంగరాజు నాగేశ్వరి కోన హరికృష్ణ నాగార్జున మండల మహిళా సమాఖ్య అకౌంటెంట్ చిన్న రెడ్డి, గ్రామ సమాఖ్య అసిస్టెంట్లు ఈనారీలు పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధిని నిధులు కేటాయించాలి

- సిపిఐ నగర కార్యదర్శి వెంకట శివ

విశాలాంధ్ర-కడప రూరల్: 20ఏళ్ల కిందట కడప కార్పొరేషన్‌లో విలీనమైన 12పంచా యతీల పరిధి ప్రాంతాల అభివృద్ధిని పాలక వర్గం విస్మరించిందని, ప్రత్యేక నిధులు కేటా యింపులు చేపట్టి అభివృద్ధి చేయాలని సిపిఐ నగర కార్యదర్శి వెంకటశివ డిమాండ్ చేశా రు. సోమవారం స్థానిక సమస్యలపై సిపిఐ సమరభేరి కార్యక్రమంలో భాగంగా నగర వెస్ట్ జోన్ పరిధి 40వ డివిజన్ నుండి 50 వ డివిజన్ వరకు గల పేదల కాలనీలలో ప్రజ లు ఎదుర్కొంటున్న మౌలిక స్థానిక సమస్య లను వెంటనే పరిష్కరించాలని కడప మున్సి పల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఆందోళ న చేపట్టారు. వెంకట శివ మాట్లాడుతూ నగర ప్రజలు ఎదుర్కొంటున్న రోజువారి స్థానిక మౌలిక సదుపాయాలు కల్పించడం లో, నిధుల కేటాయింపుల్లో పాలక ప్రభుత్వా లు నిర్లక్ష్యం వహిస్తున్నాయని మండిపడ్డారు. నాయకులు మనోహర్ రెడ్డి, సావంత్ సుధా కర్, శంకర్‌నాయక్, మల్లికార్జున, మునెయ్య, నాగరాజు భాగ్యలక్ష్మి, లింగన్న, దేవి, శివ నాగేంద్ర, లక్ష్మీనారాయణ, నారాయణ, గద్దం శీను, దస్తగిరి, శివతేజ, అరుణ్, చంద్రశేఖర్ రెడ్డి, చంద్ర పాల్, నరేష్, భూదేవి, ఖాదర్ బీ, వరాలు, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

అనారోగ్యంతో వీఆర్ఏ మృతి

విశాలాంధ్ర-పెద్దతిప్పసముద్రం: అనారో గ్యంతో రంగసముద్రం రెవిన్యూ వీఆర్ఏ కది రప్ప ఆదివారం సాయంత్రం ఇంటి వద్ద మృ తి చెందాడు. వీఆర్ఏ సేవలు మరువరా నివని తాసిల్దార్ శ్రీరాములు నాయక్ అన్నా డు. కదిరప్ప మృతదేహానికి నివాళులర్పించి దహన సంస్కారాలకు భార్యకు దహన సం స్కారాలు నిమిత్తం 25వేల రూపాయలను ఆర్థిక సాయంగా అందజేశారు. తాసిల్దార్ వెంట డిప్యూటీతాసిల్దార్ విద్యాసాగర్, రెవె న్యూ ఇన్స్పెక్టర్ హుస్సేన్ పీర్, సీనియర్ సహాయకుడు చిన్నపరెడ్డి, రెవిన్యూ సిబ్బంది వీఆర్వో రామకృష్ణ, అహమ్మద్ ఉన్నారు.

భక్తి జ్వాలల వెలుగులో శివాలయాలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల ని యోజకవర్గ వ్యాప్తంగా శివాలయాలు దీప కాంతులతో దేదీప్యమానంగా ప్రకాశించా యి. కార్తీకమాసం మూడో సోమవారం పుర స్కరించుకుని భక్తులు వేకువ జామునే శివా లయాలకు చేరుకుని దీపారాధన చేశారు. కార్తీకమాసంలో మూడో సోమవారానికి ప్ర త్యేక ఉంది. పౌర్ణమి తర్వాత అంతే తరహాలో శివాలయాలు ప్రకాశిస్తాయి. కార్తీకమాసంలో మూడో సోమవారం భక్తి ఉత్సాహంతో జ రుపుకున్నారు. పౌర్ణమి తరహాలోనే ఆల యాలు దీపాలతో వెలుగులీనాయి. శివాల యాల ప్రాంగణం భక్తులతో కిక్కిరిసి పోయింది. మహిళామణులు పోటీపడుతూ నూనె దీపాలు వెలిగించారు. భక్తులు శివ లింగాలకు పాలు, నీరు, బిల్వదళాలతో అభి షేకాలు చేశారు. దీపాల కాంతులతో ఆల యాలు దేదీప్యమానంగా మారాయి. శివనా మ స్మరణతో వాతావరణం మార్మోగింది. కు టుంబ సభ్యులతో కలిసి భక్తులు దర్శనార్థం తరలివచ్చారు. భక్తి వాతావరణంలో గ్రామాలు, పట్టణాలు సంతోషభరితంగా మెరిశాయి. మూడో సోమవారం ప్రత్యేకతతో శివాలయాలు పౌర్ణమి రాత్రిని తలపించాయి.

శివనామస్మరణతో మార్మోగిన నిత్యపూజేశ్వరుని కోన

విశాలాంధ్ర-సిద్ధవటం: లంకమల అభయా రణ్యంలో వెలసిన శ్రీ నిత్య పూజేశ్వరుని కోనకు శివ భక్తులు పోటెత్తారు మండలం లోని వంతాటిపల్లి గ్రామం లోని శ్రీ నిత్య పూజేశ్వరుని కోనకు కార్తీక 3 వ సోమవారం సందర్భంగా శివపార్వతులకు, మహాగణపతి పూజ, రుద్రాభిషేకం కుంకుమార్చన మహా నివేదన, మంగళహారతి తీర్థ ప్రసాదాలు వంటి పూజా కార్యక్రమాలు జరిగాయి అనం తరం శివపార్వతుల ఉత్సవమూర్తుల విగ్రహా లకు కళ్యాణం నిర్వహించారు ఈ సందర్భం గా ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ మాట్లాడుతూ కళ్యాణ మహోత్సవం సందర్భ ంగా కంకణదార, జిలకర బెల్లం, మాంగల్య ధారణ బ్రహ్మ ముళ్ళు, కార్యక్రమాల అనం తరం భక్తులకు ముత్యాల తలంబ్రాలు పంపి ణీ చేశామని సిద్ధవటం గ్రామ నివాసులు బాలు గారి, వెంకటరత్నం, ధర్మపత్ని వాసవి, మరియు వారి కుటుంబీకులు కళ్యాణ మ హోత్సవం జరిపించారని తెలిపారు ఇంచార్జ్ ఎండోమెంట్ ఈవో శ్రీధర్ మాట్లాడుతూ కళ్యాణ మహోత్సవానికి భక్తులు దూర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో పాల్గొన్నా రు అని భక్తులకు మెరుగైన వసతులు ఏర్పాటు చేశామని సన్నిధానంలో భక్తులకు స్వామి దర్శనం కల్పించే విధంగా క్యూలైన్ ఏర్పాటు చేశామని తెలిపారు సిద్ధవటం మండల ఎస్సై మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాజేంద్రప్రసాద్, సిబ్బంది, చంద్ర, శివ భక్తులు పాల్గొన్నారు.

శివనామ స్మరణతో మారుమోగిన శివాలయాలు

విశాలాంధ్ర-కలసపాడు: కార్తీక మాసం సందర్భంగా సోమవారం మండలంలోని శివాలయాలలో భక్తులు మహిళలు శివనామ స్మరణంతొ శివాలయాలు మారుమోగినాయి. అయ్యప్పలు కిటకిటలు ఆడుతున్నారు మండలంలోని లింగమయ్య స్వామి దేవాలయము కలసపాడులోని ఉమామహేశ్వర ఆలయములో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయం ఆవరణలో అయ్యప్ప స్వామి ఆలయం ఉన్నడం వలన అటు అయ్యప్ప భక్తులు ఇటు శివాలయంకు వచ్చు భక్తులు అదిక సంఖ్యలొ పాల్గొనడం వలన రెండు ఆలయాలు కిటకిటలాడాయి ముఖ్యంగా మహిళలు దీపాలను వెలిగించి ముక్కులను తీర్చుకుంటున్నారు.

అవాకులు చవాకులు పేలితే.. బుద్ధి చెప్పాల్సి ఉంటుంది..

- వైసిపి నేతలకు టిడిపి నేత వెంకటరామిరెడ్డి హెచ్చరిక

విశాలాంధ్ర-పులివెందుల: బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డిపై వైసిపి నాయకులు అవాకులు చవాకులు మాట్లాడితే బుద్ధి చెప్పాల్సి వస్తుందని పులివెందుల టిడిపి సీనియర్ నాయకులు పట్టణ మాజీ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లె వెంకటరామిరెడ్డి హెచ్చరించారు. సోమవారం ఆయన నివాసములో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్నం పెట్టిన పార్టీకి సున్నం పెట్టకూడదని ఉద్దేశంతో పార్టీని వదలమని ఎంతమంది చెప్పినా నమ్ముకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగి రెండు పర్యాయాలు ముఖ్యమంత్రి అవ్వడం జరిగిందన్నారు. కానీ అన్నం పెట్టిన పార్టీకి సున్నం పెట్టిన జగన్మోహన్ రెడ్డి సొంత కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసి వేరే పార్టీ పెట్టడం జరిగిందన్నారు. వైకాపా నాయకులు ఆదినారాయణ రెడ్డిని వేలెత్తి చూపేముందు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే మంచిదన్నారు. ఆదినారాయణ రెడ్డి చెప్పిన విధంగానే జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో వైకాపా నాయకులను పులివెందులలో పోటీ చేయనీయడం జరగదన్నారని, గతంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకుని మీరు పోలీసులతో ఎలా మమ్మల్ని బెదిరించారో అలాగనే, మీరు చేసిన పద్ధతిలోనే మేము కూడా చేయించడం జరుగుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో పులివెందుల కంచుకోటపై జెండా ఎగరవేస్తామని చెప్పారు. జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో మీ పార్టీకి ఒక ఏజెంట్ గాని, అభ్యర్థిగాని దుర్గని పరిస్థితుల్లో మీరు ఉన్నారు. సతీష్ రెడ్డి ఎన్ని రెచ్చగొట్టే మాటలు మాట్లాడిన పులివెందులలో ఆయనకు ఓటు హక్కు లేదని, ఈయన కూడా మంగమ్మ శపదాలు చేస్తూ ఉండడం చూస్తుంటే నవ్వొస్తుంది అన్నారు. ఇప్పుడున్న వైయస్సార్సీపీకి పులివెందులలో ఒక అభ్యర్థి కూడా స్థితిలో మీరుంటే నిన్న మాట్లాడిన వైకాపా నాయకులు గతంలో మనకు ఎంత మెజార్టీ పులివెందులలో వస్తున్నది ఇప్పుడు ఎంత వచ్చింది అది వేరేది చేసుకుని ప్రవర్తించుకుంటే మీ బుద్ధి తత్వానికి పదును పెట్టిన వారవుతారు. ఆదినారాయణ రెడ్డి పై మాట్లాడే అర్హత గాని, నిబద్ధతపై గాని ప్రశ్నించే హక్కు లేదు అన్నారు. జగన్మోహన్ రెడ్డి, గంగిరెడ్డి పాల్గొన్నారు.

న్యూస్ రీల్

రోడ్డు పనులను ప్రారంభించిన గుత్తేదారులు

విశాలాంధ్ర-పెద్దతిప్పసముద్రం: పిటియం- బెట్టకొండ రోడ్డు పనులను గుత్తేదారులు ప్రారంభించారు. పంచాయతీ రాజు శాఖ ఈ రోడ్డు పనులకు 3.71 కోట్లు నిధులు మంజూరు చేసింది. ఈ పనులను కెసి వి.ఆర్ ఇన్ఫ్రా ప్రాజెక్టు వారు రోడ్డు పనులు చేస్తున్నారు. పనుల్లో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ల చెట్లను జెసిబిలతో తొలగిస్తున్నారు. త్వరలో తారు రోడ్డు పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

మందు బాబులకు అడ్డాగా బస్సు షెల్టర్

విశాలాంధ్ర-పెద్ద తిప్పసముద్రం: మండలంలోని రంగసముద్రం బస్టాండులో ప్రభుత్వం నిర్మించిన బస్సు షెల్టర్ మందు బాబులకు అడ్డంగా మారిందని గ్రామస్తులు వాపోయారు. ప్రయాణికుల సౌకర్యం కోసం నిర్మించిన బస్సు షెల్టర్‌ను మద్యం తాగేందుకు అడ్డాగా మార్చుకున్నారు. ఈ షెల్టర్ లో చెక్క టేబుల్ ఏర్పాటు చేసుకుని అక్కడే మద్యం సేవిస్తున్నారు. ప్రయాణికులు బస్సు షెల్టర్ లోకి వెళ్లేందుకు భయపడుతున్నారు. అక్కడే కూర్చునిమద్యం మద్యం సేవిస్తున్నారు. నడి బస్టాండులో ఈ తంతు జరుగుతున్న ఏ అధికారి కూడా కన్నెత్తి చూడడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి మందుబాబులు ఆగడాలను అరికట్టి. ప్రయాణికులు బస్సు షెల్టర్‌లో కూర్చునేందుకు చర్యలు చేపట్టాలని పలువురు ప్రయాణికులు కొడుతున్నారు.

జగద్గురు సిద్ధగురు స్వామి వారి ఆరాధన మహొత్సవం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: వైఎస్ఆర్ జిల్లా కమలాపురంనియోజకవర్గం పెండ్లిమర్రి మండలం చెర్లోపల్లె గ్రామంలో శ్రీశ్రీశ్రీ జగద్గురు సిద్ధగురు స్వామివారి (జీవ సమాధి) ఆరాధన మహొత్సవం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన కడప వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథ్ రెడ్డి, వైఎస్ఆర్సీపీ పార్టీ ఎస్ఈసీ సభ్యులు సాయినాథ్ శర్మ హాజరై జగద్గురు సిద్ధగురు స్వామి వారిని దర్శించి ఆశీర్వచనాలు స్వీకరించారు. అనంతరం ఆలయ నిర్వాహక సభ్యులు రవీంద్రనాథ్ రెడ్డి సాయినాథ్శర్మను శాలువాలతో పూలమాలతో పూర్వకంగా సత్కరించారు. తదనంతరం వారు బండలాగుడు ఎడ్లబండ్ల కార్యక్రమాన్ని ప్రారంభించి, భక్తులతో కలసి ఆరాధన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెండ్లిమర్రి మండల ముఖ్య పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణకు విశేష స్పందన

విశాలాంధ్ర-పులివెందుల: ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందోని వైసిపి మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి తెలిపారు. పట్టణ పరిధిలోని బ్రాహ్మణ పల్లి, చిన్న రంగా పురం గ్రామాల్లో సోమవారం కౌన్సిలర్ మూలి గంగామహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసిపి అధినేత జగన్, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిల ఆదేశాల మేరకు కోటి సంతకాల సేకరణ చేపట్టామన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి సంతకాలు చేశారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోటూరు చిన్నప్ప, కౌన్సిలర్ పార్నపల్లె కిశోర్, వైసిపి నాయకులు హాలు గంగాధర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, మల్‌రెడ్డి శివారెడ్డి, బయపురెడ్డి, రామాంజనేయ రెడ్డి, రాజా మనోహర్, శివలక్ష్మి, మల్లికార్జున రెడ్డి, రామ్మూర్తి రెడ్డి, శివ, సోమేశ్వర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, చిన్న కొండయ్య, పెద్దకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే పారదర్శక పాలన సాధ్యం: టిడిపి

విశాలాంధ్ర-పులివెందుల: కూటమి ప్రభుత్వంతోనే పారదర్శక పాలన సాధ్యమని వేంపల్లె టిడిపి మండల పరిశీలకులు అజ్జుగుట్టు రఘునాథ్‌రెడ్డి అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో సోమవారం ఆయన సీఎం రిలీఫ్ పండ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్షేమానాకి ప్రాధాన్యతనిస్తూ పారదర్శక పాలన అందిస్తున్నారన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. టిడిపి ఇన్‌ఛార్జ్ బిటెక్ రవి ప్రజలతో మమేకమై, గ్రామస్థాయి సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తూ, పులివెందులలో టిడిపిని బలోపేతం చేస్తున్నారన్నారు. బిటెక్ రవి నాయకత్వం పులివెందులలో టిడిపి కార్యకర్తలకు ప్రేరణగా నిలుస్తోంది. ప్రజలతో నేరుగా మమేకమై పనిచేయడం వల్ల పార్టీపై విశ్వాసం మరింతగా పెరుగుతోంది" అని ఆయన అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

గ్యాస్ పైప్‌లైన్ పనుల వల్ల ప్రజలకు అసౌకర్యం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగరంలోని జిల్లా కోర్టు పరిసర ప్రాంతాల నుండి నుండి రాజారెడ్డి వీధిలో జరిగే గ్యాస్ పైప్ లైన్ పనులు వల్ల ప్రజలకు అసౌకర్యం కలిగిస్తుందని పనులు జరుగుతున్న సందర్భంగా మంచి నీటి పైప్ లైన్ పలుమార్లు పగిలిపోతున్నాయని సోమవారం కమిషనర్ మనోజ్ రెడ్డికి గ్రీవెన్స్ నందు వినతి పత్రం సమర్పించాన ని 22 డివిజన్ వైసిపి ఇన్చార్జ్ ఈటె రామచంద్రయ్య తెలిపారు. ఆయన మాట్లాడుతూ గ్యాస్ పైప్ లైన్ పనులు జరుగుతున్న సందర్భంగా రాజారెడ్డి వీధిలో ఉన్న పైప్ లైన్ పలుమార్లు పగులుతున్నాయని తెలిపారు. పగిలిపోయిన ప్రాంతంలో మొరుగునీరు చేరి మొరిగినీరు ఇళ్లల్లోకి వెళుతుందని వాటిని పట్టుకునేందుకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. గ్యాస్ పైప్లైన్ పనులు చేసేవారు జాగ్రత్త వహించి మంచి నీటి పైపులైను పగలకుండా చూడాలన్నారు.

ప్రజా సమస్యలపై దృష్టి సారించండి

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణంలోని సమస్యలపై దృష్టి సారించాలని వైసిపి మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పట్టణ పరిధిలోని యర్రగుడిపల్లిలో నెలకొన్న నీటి సమస్య, మురుగు నీటి పారుదల సమస్యలను సోమవారం ఆయనతో ఆటు మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్‌తో కలిసి పరిశీలించారు. అదేవిధంగా స్థానిక ప్రజలు రేషన్ సక్రమంగా అందడం లేదని మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకురావడం జరిగింది, ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ కౌన్సిలర్ పురుషోత్తం, కో-ఆప్షన్ చంద్రమౌళి, స్థానిక వైసీపీ నాయకులు కోల భాస్కర్ మునిసిపల్ అధికారులు పాల్గొన్నారు. మూలి మహేష్, రామ చంద్ర రెడ్డి, మల్ రెడ్డి శివా రెడ్డి, బయపు రెడ్డి, రామాంజనేయ రెడ్డి, రాజా మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ అక్రమాలపై చర్యలు తీసుకోండి

- ఏపీ చేనేత జిల్లా అధ్యక్షుడు

విశాలాంధ్ర-మైలవరం: మండలంలోని దొమ్మర నంద్యాల గ్రామంలో ఉన్న శివాలయ నగర్ చేనేత సొసైటీలో జరిగిన అక్రమాలపై చర్యలు తీసుకోవాలని ఏపీ చేనేత జిల్లా అధ్యక్షుడు లక్ష్మీ నారాయణ సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దొమ్మర నంద్యాల గ్రామంలో కామన్ వర్క్ షెడ్ నిర్మాణానికి దాదాపుగా 40 లక్షల రూపాయలు మంజూరు కావడం జరి గిందని కానీ వర్క్‌షెడ్ నిర్మాణం చేపట్టకుం డానే నిర్మాణం పూర్తయినట్లు ఫోర్జరీ సంతకా లు చేసి నిధులను తమ స్వార్థానికి వాడుకున్నారని కలెక్టర్‌కు వివరించినట్లు తెలిపారు. కామన్ వర్క్ షెడ్ పర్యవేక్షణ అధికారి సంతకాని సైతం ఫోర్జరీ చేశారని దీనిపై సమగ్ర విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ముఖ్యంగా ప్రజల సొమ్మును రికవరీ చేసి, సొసైటీలు రద్దు చేయాలని ఫోర్జరీ సంతకం పై విచారించి చట్ట ప్రకారం క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. తద్వారా ప్రజల సొమ్ము తిన్నాలంటే జైలు తప్పదన్న సంకేతాలతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తేలా చేయాలని విన్నపించారు.

వృషభరాజముల పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే పుట్టా

విశాలాంధ్ర-ఖాజీపేట: మండల పరిధిలోని పుల్లూరు పంచాయతీలో గల నాగ నాదేశ్వర స్వామి కొనలో కార్తిక మాసం మూడవ సోమవారం సందర్భంగా ఆలయ చైర్మన్ గంగవరం సూర్య సుమన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వృషభ రాజుముల పోటీలను మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రారంభించారు. 16 జతల వృషభరాజములు పాల్గొన్న బండలాగుడు పోటీలలో వృషభ రాజుములు బండలాగుడు పోటీలలో గెలుపొందిన వాటికి మొదటి బహుమతి గా 50వేల రూపాయలు రెండవ బహు మతి 40 వేల రూపాయలు మూడవ బహుమతి 30 వేల రూపాయలు నాలుగవ బహుమతి 20 వేల రూపాయలు ఐదవ బహుమతి 10 వేల రూపాయలు ఆరవ బహుమతి 5000 రూపాయలు బహుమతులు ప్రకటించామన్నారు గెలుపొందిన వృషభ రాజుల యజమానులకు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర గ్రంథాలయ కార్పొరేషన్ డైరెక్టర్ తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి ఖాజీపేట టిడిపి మండల నాయకులు ఇరగంరెడ్డి ప్రతాప్ రెడ్డి, గంగవరం ఆదినారాయణ రెడ్డి, దాసరి శ్రీనివాసులు, కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ రవీంద్రారెడ్డి, వైస్ చైర్మన్ నంద్యాల సుబ్బయ్య యాదవ్ ఎంపీటీసీ చంద్రభాస్కర్ రెడ్డి మండల పరిధిలోని పలువురు నాయకులు, కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు

తెలుగు సాహితీ లోకానికి సూరీడు.. సీపీ బ్రౌన్

- జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు - కలెక్టరేట్‌లో ఘనంగా సిపి బ్రౌన్ 227జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: తెలుగు సాహితీ లోకానికి వెలుగునిచ్చిన సూరీడు, తెలుగు భాషోద్ధరణకు విశేష కృషి చేసిన చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ (సీపీ బ్రౌన్) సేవలు ప్రపంచానికే స్ఫూర్తిదాయకం అని జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు కొనియాడారు. సోమవారం సాయంత్రం తెలుగు భాషకు ఎనలేని సేవలు అందించిన సిపి బ్రౌన్ 227 జయంతి ఉత్సవాలను కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో రాష్ట్రీయ ఉత్సవంగా ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిలుగా డిఆర్వో విశ్వేశ్వర నాయుడు తోపాటు.. భాషా పరిశోధకులు డాక్టర్ భూతపరి గోపాల కృష్ణ, వలూల్లరు జడ్పీ హైస్కూల్ తెలుగు పండిట్ డాక్టర్ జీవీ సాయిప్రసాద్, బ్రౌన్ గ్రంథాలయ సలహా మండలి సభ్యులు జానమద్ది విజయభాస్కర్, జిల్లా టూరిజం, ఉపాధి కల్పనాధికారి సురేష్ కుమార్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఆర్వో విశ్వేశ్వర నాయుడు మాట్లాడుతూ.. తెలుగు భాషా ప్రియులకు సిపి బ్రౌన్ చేసిన సేవలు మరువలేనివన్నారు. తెలుగు భాష సాహిత్యాన్ని.. పునర్నిర్మించిన ఆంగ్లేయ సాహితీ శిఖరం.. "చార్లెస్ ఫిలిప్ బ్రౌన్" అని

ఆయన సేవలు తెలుగు భాషా సాహితీవేత్తలకు ఆదర్శనీయం అన్నారు. సి.పి బ్రౌన్ సేకరించిన గ్రంధాలను భద్రపరచడంలో జానమద్ది హనుమచ్ఛాస్త్రి తన శేష జీవితాన్ని అంకితం చేశారన్నారు. ఇంతటి గొప్ప చరిత్ర ఉన్న ఆయన పేరుతో మన జిల్లా కేంద్రంలో గ్రంథాలయం నడుస్తూ.. లక్షలాది మందికి సాహితీ, భాష గ్రంథ నిధిని అందిస్తుందని చెప్పడానికి గర్వాంగా ఉందన్నారు. తెలుగు పండిట్ డాక్టర్ జీవీ సాయిప్రసాద్ "బ్రౌన్ ఉద్యోగ ప్రస్థానం జీవితం" అనే అంశాన్ని ప్రస్తావిస్తూ.. సిపి బ్రౌన్ గారు కేవలం భాషా పరిశోధకుడిగానే కాక, తెలుగు, సంస్కృతం, హిందీతో సహ అనేక భారతీయ భాషలకు ఆంగ్ల అనువాదకుడిగా పేరు గాంచారన్నారు. డాక్టర్ భూతపరి గోపాల కృష్ణ "బ్రౌన్ సాహితీ సేవ"అనే అంశంపై గొప్పగా వివరించారు. బ్రౌన్ గ్రంథాలయ సలహామండలి సభ్యులు జానమద్ది విజయభాస్కర్ మాట్లాడుతూ.. ఆయన పేరుతో జిల్లా కేంద్రంలో అధునాతన వసతులతో విద్యార్థులు, భాషా ప్రియులు, సాహితీవేత్తలకు, ఎంతో మంది బాషా పరిశోధకులకు విశిష్ట సేవలను అందిస్తున్న సిపి బ్రౌన్ కేంద్ర బాషా పరిశోధనా కేంద్రం.. జిల్లా ప్రజలకు మాత్రమే కాకుండా రాష్ట్రీయ, రాష్ట్రేతరులకు కూడా అందుబాటులో ఉండడం గర్వించదగ్గ విషయం అన్నారు. మొల్ల సాహితీ పీఠం వ్యవస్థాపకులు విద్వాన్ గానుగపెంట హనుమంతరావు, వెల్లాల వెంకటేశ్వరాచార్యులు మాట్లాడుతూ.. సిపి బ్రౌన్ కేంద్ర బాషా పరిశోధక గ్రంథాలయం కోసం.. జిల్లాలోని బాషా పండితులు జానుమద్ది హనుమత్శాస్త్రి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి విద్యావేత్తలు రాజారత్నం ఐజాక్, తెలుగు పండిట్ రాజారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తెలుగు భాషాభిమానులు, కళాశాల, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన రేవూరి వేణుగోపాల్

విశాలాంధ్ర-రాజంపేట: టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని సోమవారం సచివాలయంలో కలిసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి విద్యార్థి నాయకుల ముసుగు వేసుకొని గంజాయి వ్యాపారం చేస్తుంటే కనీసం వారిని వైసిపీ నుండి సస్పెండ్ కూడా చేయలేదన్నారు. అంతేకాక వైసిపీ విద్యార్థి విభాగం నాయకులతో సమావేశం వైఎస్ జగన్ ఏర్పాటుచేసి రాష్ట్రంలో విద్యార్థి, యువతను గంజాయి మత్తు కు అలవాటు చేసే ఉద్దేశంతో వైసిపి విద్యార్థి విభాగానికి ట్రైనింగ్ ఇస్తున్నారని అన్నారు.

వారిపై నిగా పెట్టాలని తెలియజే శామన్నారు. రాష్ట్రంలో గంజాయి, మత్తు పదార్థాలు కు అలవాటు పడితే జరిగే నష్టాలపై విద్యార్థి, యువతలో చైతన్యం కలిగించేందుకు టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి తెలియజేశామన్నారు.

భాగ్యలక్ష్మి పబ్లిక్ స్కూలుపై చర్యలు ఏవి?: ఏబీవీపీ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) పోరుమామిళ్ల శాఖ ఆధ్వర్యంలో ఈరోజు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ అభిలాష్ మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా పోరుమామిళ్ల నగరంలో ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా నడుపుతున్నటువంటి భాగ్యలక్ష్మి పబ్లిక్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని మూడు రోజుల క్రితం ఎంఈఓ వెంకటయ్య గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.వినతిపత్రం ఇచ్చి మూడు రోజులు అవుతున్నప్పటికీ మండల విద్యాశాఖ అధికారి గారు నిమ్మకు నీరెత్తనట్లు ఉండటంపై

అనేకమైనటువంటి సందేహాలు మాకు కలుగుతున్నాయని వారన్నారు .మండల విద్యాశాఖ అధికారి గారిని ప్రశ్నిస్తూ మీరు కూడా భాగ్యలక్ష్మి పబ్లిక్ పాఠశాల దగ్గర నుంచి ముడుపులు పుచ్చుకొని విద్యార్థుల భవిష్యత్తును గాలికి వదిలేసారా? అని ప్రశ్నించారు. రమణ, చంద్ర, కార్తీక్, సాయి, హర్ష పాల్గొన్నారు.

జనరల్ సెక్రటరీగా కుశెట్టి పాలకొండయ్య ఏకగ్రీవం

విశాలాంధ్ర-మైదుకూరు: ఎస్‌టియు కడప జిల్లా జనరల్ సెక్రటరీగా కుశెట్టి పాలకొండయ్య ఏకగ్రీవ ఎన్నిక కడపజిల్లా వేంపల్లె ఎస్ ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఎస్‌టియు కడప జిల్లా 79వ కౌన్సిల్ సమావేశాలు ఇలియాస్ భాష అధ్యక్షతన జరిగాయి. ఈ సమావేశాలయందు రాష్ట్ర జనరల్ సెక్రటరీ మల్లు రఘునాథ రెడ్డి ఆద్వర్యంలో జిల్లా జనరల్ సెక్రటరీగా మైదుకూరుకు చెందిన కుశెట్టి పాలకొండయ్యని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎలెక్షన్ ఇన్చార్జి శంకర్ తెలియజేసినారు. పాలకొండయ్య మాట్లాడుతూ విద్యారంగంలో ఉపాధ్యాయ సమస్యలపైన మరియు ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక ప్రయోజనాలను సాధించడంలో ముందుంటానని తెలియజేసినారు. అదేవిధంగా రాష్ట్ర కౌన్సిలర్‌గా వెంకట సుబ్బయ్య, జిల్లా ఉపాధ్యక్షులుగా గంగారపు చంద్ర శేఖర్, జిల్లా కార్యదర్శిగా వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా సూర్య నారాయణ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల పరిశీలకులు శంకర్, మౌలాలి లు తెలియజేసినారు. మైదుకూరు మండల నాయకులు కిరణ్, ఈశ్వరయ్య, రమణయ్య, రాజు, విజయ్, మల్లేశ్వర రెడ్డి, మధు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డీఎస్పీ

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: స్థానిక పోలీ స్‌స్టేషన్‌ను మైదుకూరు డిఎస్పి రాజేంద్ర ప్రసాద్ తనిఖీ చేశారు. అనంతరం రికార్డుల ను పరిశీలించి ఖైదీల వివరాలను పరిశీలన చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడు తూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలో పోలీస్ స్టేషన్లను తనిఖీ చేయడంలో భాగంగా సోమవారం తనిఖీ చేయడం జరిగిందన్నారు. ప్రజలతో స్నేహభావాలను పెంచుకోవాలని అప్పుడే పోలీసుల పైన ప్రజలకు నమ్మకం కలిగి ఉంటుందన్నారు. గ్రామాలలో ఎక్కువ శాతం పాత కక్షలతో గొడవలకు దారితీస్తాయని, ప్రజలు ఎలాంటి అవాంఛన సంఘటనలకు చోటు కల్పించు కోకుండా ప్రజలు ప్రశాంతంగా ఉండాలని పోలీస్ శాఖ ఆకాంక్ష అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో అసాంఘిక కార్యక్రమాలకు చెడు మార్గాన్ని ఎంచుకోకుండా ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఎక్కువగా ఈ ప్రాంతాలలో భూ సమస్యలతోనే ఘర్షణలు హత్యలకు దారితీస్తుందని ప్రజలు చట్టాన్ని చేతిలోకి తీసుకోవద్దని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు రూరల్ సిఐ శివ శంకర్‌తో పాటు బ్రహ్మంగారిమఠం యస్ఐ శివప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎపి స్టేట్ కార్పొరేషన్ ఛైర్మెన్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మెన్ సూర్యనారాయణరాజు కు సోమవారం సాయంత్రం అయ్యప్పస్వామి దేవాలయం ఎదురుగా ఉన్న బాలాజీ ఫంక్షన్ హల్ లో క్షత్రియ సంఘం నాయకులు బలరామరాజు సంగరాజు రవికుమార్ రాజు, గంగరాజు పుష్పలత, సిఎస్ సౌభాగ్యవతి, గంగరాజు వేంకటేశ్వరరాజు,అద్దెపల్లి వెంకట రామరాజు, దాసరాజు జయప్రకాష్ నారాయణవర్మ, విజయవర్మ, రాజంపేట ప్రతాప్ రాజు, కంచిరాజు రామరాజు, సంగరాజు శివరాజు, కొండూరు గజపతివర్మ, ఎన్ఎస్ ఆర్, విజయభాస్కర్ రాజు, ముప్పాల రాజ

శేఖర్ రాజు, గుంటుమడుగు శివశంకర్ రాజు, చమర్తి రామరాజు(ఎల్ఐసి), గంగరాజు సురేష్ రాజు (చిన్న), ముప్పాల మధుసూదన్ రాజు తదితరులు ఛైర్మెన్ సాదరంగా ఆహ్వానించి శాలువా కప్పి అభిమానాన్ని చాటుకున్నారు.

పిఎంఎవై జి+3 ఇళ్ల కొరకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: పీఎంఏవై ఎన్టీఆర్ నగర్- పేదలందరికీ ఇళ్లు పథకం కింద టిడ్కో ద్వారా వివిధ విభాగాల్లో నిర్మించిన జీ3 ఇళ్లు సిద్ధముగా ఉన్నాయని కావలసిన లబ్దిదారులు దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ మనోజ్ రెడ్డి ఒక ప్రకటన తెలిపారు. కొత్త లబ్దిదారులు టిడ్కో ఇంటి కోసం దరఖాస్తు చేసుకునేందుకు నగరపాలక సంస్థ అవకాశం కల్పిస్తుందని పేర్కొన్నారు. 18ఏళ్లకు పైబడిన వారు 15రోజుల్లోగా దరఖాస్తుచే సుకోవాల్సి ఉంటుందని తెలిపారు. కడప నగరపాలక సంస్థ, టౌన్ ప్లానింగ్ సెక్షన్‌లో దరఖాస్తు అందజేయాలని పేర్కొన్నారు. జిఓఎంఎస్ నంబరు 3ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరిస్తూ ఫేస్-1 (శ్రీ లక్ష్మి నగర్) ఫేస్-2 (చలమారెడ్డి పల్లి) ప్రాంతంలో బహుళ అంతస్తుల్లో 300, 365, 430 చదరపు అడుగుల ఇళ్లు కొరకు కొత్త దరఖాస్తు చేసుకునుటకు అవకాశము కల్పిస్తున్నట్లు తెలిపారు. 300చదరపు అడుగు ఇళ్లు పూర్తి ఉచితంగా మంజూరు చేస్తారని పేర్కొన్నారు. 365 చదరపు అడుగుల ఇళ్లు ప్రభుత్వము నిర్మించిన విలువ రూ.7.55లక్షలు, ఇందున కేంద్ర ప్రభుత్వం రూ.1.5లక్షలు సబ్సిడీ, రాష్ట్ర ప్రభుత్వం రూ.2.65 లక్షలు సబ్సిడీ పొందుతూ లబ్దిదారులు కేవలం రూ.3.40 లక్షలు ప్రభుత్వానికి చెల్లించాలని తెలిపారు. మొదట లబ్దిదారుల వాటా రూ.25 వేలు చెల్లించాలి మిగితా మొత్తం రూ.3.15 లక్షలు బ్యాంకు రుణం ఇస్తుందని పేర్కొన్నారు. 430 చదరపు అడుగుల ఇళ్లు ప్రభుత్వము నిర్మించిన విలువ రూ.8.55 లక్షలు, ఇందున కేంద్ర ప్రభుత్వం రూ.1.5 లక్షలు సబ్సిడీ, రాష్ట్ర ప్రభుత్వము రూ.2.90 లక్షలు సబ్సిడీ పొందుతూ లబ్దిదారులు కేవలం రూ.4.15 లక్షలు ప్రభుత్వానికి చెల్లించాలని తెలిపారు. మొదట లబ్దిదారుల వాటా రూ.50 వేలు చెల్లించాలి మిగితా మొత్తం రూ.3.65 లక్షలు బ్యాంకు రుణంగా ఇస్తుందని పేర్కొన్నారు. వాయిదా రూపంలో బ్యాంకులకు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. 365 చదరపు అడుగులు, 430 చదరపు అడుగుల ఇళ్లు బ్యాంకు ఋణము లేకుండా లబ్దిదారులు స్వయ చెల్లింపు చేసుకోగల వెసులుబాటు కూడా ప్రభుత్వము కల్పించిందని పేర్కొన్నారు. టిడ్కో ఇల్లు పొందడానికి అర్హత పమాణాలు లబ్దిదారుల అడ్రస్ కడప నగరపాలక సంస్థ పరిధిలోనే ఉండాలని తెలిపారు. లబ్దిదారులు మహిళలు అయి ఉండాలని పేర్కొన్నారు. లబ్దిదారులు లబ్దిదారుల కుటుంబము స్వంత భూమి/స్వంత ఇంటి పట్టా/ స్వంత ఇళ్లు కలిగి ఉండకూడదని తెలిపారు. లబ్దిదారుల కుటుంబ వార్షిక ఆదాయము 3.00 లక్షలకు మించి ఉండకూడదని పేర్కొన్నారు. లబ్దిదారులు / లబ్దిదారుల కుటుంబము కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వము నుంచి హౌసింగ్ స్కీం లబ్ది పొందిఉండకూడదని తెలిపారు. లబ్దిదారులు ఏడాదిలో సగటున నెలకు విద్యుత్తు వినియోగం 300 యూనిట్ల కంటే తక్కువ ఉండాలని పేర్కొన్నారు. లబ్దిదారులు నాలుగు చక్రాల వాహనం కలిగి ఉండ కూడదని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగి కాకూడదు, ప్రభుత్వ రంగ ఔట్సోర్సింగ్ ఉద్యోగి, పింఛను దారుడు, కాంట్రాక్టు ఉద్యోగి కాకూడదని పేర్కొన్నారు.

స్వర్గీయ సిపి బ్రౌన్ తెలుగు భాషోద్ధారకుడు

- మాజీ రాజ్యసభ సభ్యులు తులసి రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: స్వర్గీయ సిపి బ్రౌన్ దొర తెలుగు భాషోద్ధారకుడని, తెలుగు సూరీడని, ఆయన జయంతిని అధికార పూర్వకంగా నిర్వహించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించడం హర్షనీయమని రాజ్యసభ మాజీ సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. స్వర్గీయ సి పి బ్రౌన్ 227 వ జయంతిని కాంగ్రెస్ నాయకులు వేంపల్లి లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ బ్రౌన్ దొర ఆంగ్లేయుడు అయినప్పటికీ, ఈస్ట్ ఇండియా కంపెనీ తరఫున భారత్ లోఅధికారిగా ఉంటూ ,కడపలో ఇల్లు కొనుక్కొని ,తెలుగు భాషను నేర్చుకుని ,తెలుగు నిఘంటువును రచించి ,వేమన పద్యాలు సేకరం చి, ప్రచురించి తెలుగు భాషాభి వృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. ఇంగ్లండ్ కు తిరిగి వెళ్ళిన తర్వాత కూడా లండన్ విశ్వవిద్యాలయం లో తెలుగు ప్రొఫెసర్ గా పనిచేశా డన్నారు. ఆయన జ్ఞాపకార్థం స్వర్గీ య జానుమద్ది హనుమత్ శాస్త్రి కృషితో కడపలోని బ్రౌన్ ఇంటిని బ్రౌన్ గ్రంథాలయంగా ఏర్పాటు చేయడం జరిగిం ది. బ్రౌన్ జయంతిని అధికార పూర్వకంగా నిర్వహించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం చడం హర్షనీయమన్నారు. ప్రపంచంలోని అన్ని దేశాలు ,దేశంలోని అన్ని రాష్ట్రాలు తమ తమ మాతృభాషలలోనే పాఠశాల విద్యా బోధన చేస్తూ తమ తమ మాతృభాషలను

కాపాడుకుంటున్నాయి. కానీ దురదృష్టవశాత్తు తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ లో గత వైకాపా ప్రభుత్వం పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేయడం ఒక చారిత్రిక తప్పిదం. కూటమి ప్రభుత్వం అదే విధానాన్ని కొనసాగించడం దురదృష్టకరం. దీనివలన మన మాతృభాష తెలుగు మృత భాష అవుతుంది. శ్వాస ఆగితే మనిషి చస్తాడు . భాష ఆగితే జాతి చస్తుంది. ఈ వాస్తవాన్ని కూటమి ప్రభుత్వం గ్రహించాలి.

కొత్త బసవాపురంకు సీసీ రోడ్డుకు భూమి పూజ

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : మండల కేంద్రంలో పరిధిలోని ఉన్న కొత్త బస్వా పురంలో రూ.18 లక్షలతో ఏర్పాటు చేయ నున్న సీసీ రోడ్డు పనులకు సోమవారం మండల అభివృద్ధి అధికారి రామచంద్ర రెడ్డి మండల తెదేపా అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డితో కలిసి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వాలు మారినా కూడా క్రొత్త బస్వాపురం గ్రామానికి రోడ్డు సౌకర్యం లేక గ్రామస్తులు తీవ్ర అవస్థలకు గురయ్యేవారు. ఎన్నో ఏళ్లుగా పోరాటాలు చేసిన ఫలితం లేకుండా పోయింది. చివరికి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాత్రం ఇచ్చిన మాట ప్రకారం సిమెంటు రోడ్డును మంజూరు చేయించారు. ఈ కార్యక్రమంలో సోమిరెడ్డి పల్లె సహకార పరపతి సంఘం చైర్మన్ సాంబశివారెడ్డి, పూజా శివ, కోనేటి నాగరాజు వార్డు సభ్యులు రాజేష్, సహా గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో వీధి లైట్లు ఏర్పాటు

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండల పరిధిలోని రేకలకుంట పంచాయతీలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు రేకలకుంట పంచాయతీలో తెదేపా మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బా రెడ్డి సూచనలతో, టిడిపి సీనియర్ నేత మాజీ ఎంపీపీ మాలే పాటి సుబ్బారావు, టీడీపీ మండల యువ నేత కానాల మల్లి కార్జున రెడ్డి ఆద్వర్యంలో అభివృద్ధి పనుల్లో భాగంగా వీధిలైట్ల నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఈ పనులను పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు రెడ్డి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు నాగిపోగు మధు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సెంట్రల్ కిచెన్‌తో మధ్యాహ్న భోజన కార్మికు కడుపులు కొట్టద్దు :ఏఐటీయూసీ

కడప కలెక్టర్ కార్యాలయం వద్ద మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన

విశాలాంధ్ర-కడప రూరల్ : ప్రభుత్వ పాఠశాలలో సెంట్రల్ కిచెన్ నిర్వహణతో మధ్యాహ్న భోజన కార్మికులకు ఉపాధి అవకాశాలను దెబ్బతీయొద్దని ఏపీ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ నాగసుబ్బారెడ్డి మాటాడుతూ మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను సెంట్రల్ కిచెన్‌కు అప్పగించాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. మధ్యాహ్నం భోజనం ఏజెన్సీల అవస్థలు తమకు తెలుసని వారికి తాము అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.పది వేల వేతనం అందించి ఆదుకుంటామని జగన్మోహన్‌రెడ్డి, చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని అధికారంలోకి వచ్చేసరికి ఇద్దరూ ఆ హామీని గాలికి వదిలేశారని నేతలు మారినా తమ రాతలు మాత్రం మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సెంట్రల్ కిచెన్‌కు లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్న పాలక ప్రభుత్వాలు కార్మికులకు

మాత్రం కనీస వేతనాలు ఇవ్వలేదన్నారు. వైసిపి హయాంలో ఉన్న జగనన్న గోరుముద్ద మధ్యాహ్న భోజన పథకాన్ని డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకంగా మార్చారని మెనూ కూడా అమలు చేస్తున్నారన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకాన్ని సోమవారం నుంచి శనివారం వరకూ ప్రభుత్వం నిర్ణయించిన ఐటమ్స్‌ను అప్పులు చేసి మరీ విద్యార్థులకు అమలు చేస్తున్నారని భారంగా కూరగాయలు, నిత్యావరస ధరలు ప్రభుత్వం మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం పథకం పిల్లలకు అందించాలంటూ ఆదేశాలు జారీ చేసిన మెనూ ప్రకారం నిత్యం భోజనం అందించాలంటే కూరగాయలు, నిత్యావసర ధరలు రోజురోజుకు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో పని చేస్తున్న కార్మికులతో వెట్టి చాకిరి చేయిస్తున్నారని ఆరోపించారు. కుటుంబాల పోషణకు కనీస వేతనం అవసరమన్నారు. సామాజిక భద్రత చట్టంలో భాగంగా బిఎఫ్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. పెండింగ్ వేతనాలు బిల్లులు, చెల్లించి ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో పోరాటాలను ఉద్ధృతం చేస్తామని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్ చాంద్బాషా సులోచన,కామాక్షమ్మ, మేరీ,శంకర్,లక్ష్మీదేవి, సుబ్బయ్య లింగన్న తదితరులు పాల్గొన్నారు.

మిద్దె కూలి మహిళ మృతి

విశాలాంధ్ర -ఎర్రగుంట్ల : మండల పరిధిలోని వలస పల్లిలో మట్టి మిద్దెకూలి నల్ల బల్లె వీరమ్మ అనే మహిళ మృతి చెందిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. గ్రామానికి సమీపంలోనే జువారి సిమెంట్ పరిశ్రమకు చెందిన మైన్స్ ఉంది. ఇక్కడ నిత్యం బ్లాస్టింగ్ జరుగుతుంది. బ్లాస్టింగ్ ధాటికి సమీపంలోని వలస పల్లె గ్రామంలో చాలా మటుకు నివాస గృహాలు నెర్రెలు చీలి కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి.మృతురాలు వీరమ్మ మట్టి మిద్దె కూడా జువారి మైన్స్ బ్లాస్టింగ్ ధాటికి దెబ్బతిని కూలిందని పలువురు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

సిద్ధవరం రైతు భరోసా కేంద్రంలో ఉలవలు పంపిణీ

విశాలాంధ్ర- పెద్దమండెం: సబ్సిడీ ద్వారా ప్రజలకు ఉలవ లను అందించడానికి సిద్ధవరం రైతు భరోసా కేంద్రంలో సోమవారం సచివాలయ వ్యవసాయ అధికారిని మద్దక్క ఆధ్వర్యంలో ఉలవలు పంపిణీ చేశారు. సబ్సిడీ ద్వారా 10 కేజీల ఉలవలను రూ.130 అందజేశారు. ఈ కార్య క్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, టీడీపీ మాజీ అధ్యక్షుడు నాన్న బాల ప్రసాద్ పాల్గొన్నారు.

రోడ్లపై ఫ్లయాస్ బూడిద..

విశాలాంధ్ర -ఎర్రగుంట్ల : రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి బయటి ప్రాంతాలకు నిత్యం ఫ్లయాస్ బూడిదను భారీ వాహనాల ద్వారా తరలిస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. అయితే నిబంధనలకు విరుద్ధంగా ఈ వాహనాలు అధిక టన్నేజీతో ఫ్లయాస్‌ను రవాణా చేయడం జరుగుతోంది. ఈ వాహనాలు బూడిద రవాణా సమయంలో రోడ్లపై వెదజల్ల బడుతున్న కారణంగా ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.దీంతో స్థానికులతో పాటు వాహనదారులు శ్వాస కోస, శర్మ, గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారు. న్యాయస్థానాన్ని ఆశ్రయించే యోచనలో ఉన్నట్లు సమాచారం. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుంటారని ఆశిద్దాం.

హలో దళితుడా చలో ఢిల్లీ గోడ పత్రం విడుదల

విశాలాంధ్ర- సుండుపల్లె : సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ సిజే గవాయిపై జరిగిన దాడిని ఖండిస్తూ హలో దళితుడా చలో ఢిల్లీ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకలు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు 17న ఢిల్లీలో జరిగే దళితుల ఆత్మగౌరవ నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అంబేద్కర్ విగ్రహం వద్ద గోడపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షులు వీరనాగాయ్య,నాగేశ్వర, నాగరాజ,నాగలేసు, వేకటేష్,రమేష్, కుమార్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేని ప్రైవేట్ ఆసుపత్రులను సీజ్ చేయండి :ఏఐవైఎఫ్

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప జిల్లా బద్వేలు పట్టణంలో అనుమతులు లేని ప్రైవేటు హాస్పిటల్లను సీజ్ చేసి డాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డిఆర్‌ఓకి అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు పెద్దులపల్లి ప్రభాకర్ వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కడప జిల్లా బద్వేలు పట్టణంలో 50 కి పైగా ప్రైవేట్ హాస్పిటల్లు నిర్వహిస్తున్నప్పటికీ జిల్లా వైద్యారోగ్యశాఖ నుంచి 9 ప్రైవేట్ ఆసుపత్రులు మరియు ఒక డయాగ్నస్టిక్ సెంటర్ కి మాత్రమే అనుమతులు ఉన్నాయని జిల్లా వైద్య శాఖ అధికారులు నివేదిక ఇచ్చారన్నారు. టెస్టులకు ఇష్టానుసారంగా రోగుల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. జిల్లా వైద్యశాఖ అధికారులు విచారణ జరిపి సీజ్ చేసి డాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ బద్వేలు పట్టణ కార్యదర్శి గొల్లపల్లి భరత్ పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ ఆపాలి

విశాలాంధ్ర - వీరబల్లి : వైసీపీ అధినేత జగన్ పిలుపు మేరకు ఈనెల12న చేపట్టబోయే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం ర్యాలీ పోస్టర్లును వీరబల్లి మండల కేంద్రంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న వైఖరికి వ్యతిరేకంగా రాజంపేట పట్టణం నందు నిర్వహిస్తున్న ప్రజా ఉద్యమం ర్యాలీ కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబెర్ గాలివీటి.విజయభాస్కర్ రెడ్డి రాష్ట్ర ఎంపీపీల సంఘం ఉపాధ్యక్షులు వీరబల్లి ఎంపీపీ గాలివీటి. రాజేంద్రనాథ్ రెడ్డి, పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాలివీటి. వీరనాగిరెడ్డి,వీరబల్లి ఉపసర్పంచ్ విశ్వనాథ్ రెడ్డి,అన్నమయ్య జిల్లా సోషల్ మీడియా ప్రెసిడెంట్ నరేష్ స్వామి, రాజంపేట నియోజకవర్గ ఐటి వింగ్ ప్రెసిడెంట్ ఎంపీటీసీ పురుషోత్తం రెడ్డి,వీరబల్లి మండల సోషల్ మీడియా ప్రెసిడెంట్ శివరామకృష్ణ గౌడ్, శంకర్ రెడ్డి,సుబ్బారాయుడు,డాక్టర్ రామ్మోహన్ రెడ్డి,కల్లూరి రమేష్,డీలర్ అల్లాబకష్, వార్డు మెంబెర్లు చంద్ర గౌడ్,కుప్పాల ప్రసాద్ పాల్గొన్నారు.

30న భవన నిర్మాణ కార్మికుల సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కడప రూరల్ : ఈనెల 30న భవన నిర్మాణ కార్మికుల రాయలసీమ నెల్లూరు జిల్లాల సదస్సు జయప్రదం చేయాలని ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ ఉద్దె. మద్దిలేటి. జిల్లా ప్రధాన కార్యదర్శి లింగన్న, జిల్లా అధ్యక్షులు బి. రామాంజనేయులు. భవన నిర్మాణ కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా సమితి ఆధ్వర్యంలో కడప నగరంలోని చిలక బావి దగ్గర వున్న ఏఐటీయూసీ ఆఫీస్‌లో సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు చట్టం 1996.ను పటిష్టంగా అమలు చేస్తూ వెల్ఫేర్ బోర్డు ద్వారా పథకాలు అమలు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం హామీని నిలబెట్టుకోవాలన్నారు. పాదయాత్రలో అనేక జిల్లాలో మాట్లాడిన మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇప్పుడు కనీసం ఇచ్చిన మాటకు కట్టుబడిన దాఖలాలు కనబడటం లేదన్నారు. 1996 చట్టాన్ని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను కార్మికులకే అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ నేపథ్యంలో కడపలో నవంబర్ 30న జరగబోవు రాయలసీమ నెల్లూరు జిల్లాల సదస్సులో భవిష్యత్తు కార్యక్రమం రూపొందిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏపీ బిల్డింగ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీ యూసీ అనుబంధం జిల్లా నాయకులు శ్రీరాములు. ఏసోబు, పీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

చేనేత కుటుంబాలను ఆదుకోవాలి :లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర-కడపరూరల్ : రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు ఆర్థికంగా ఆదుకోవాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్, చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీనారాయణ, వర ప్రసాద్, సిపిఐ జమ్మలమడుగు నియోజకవర్గ కార్యదర్శి ప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అధికారికి వినతిపత్రం ఇచ్చి అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆగస్టు నెలలో జరిగిన చేనేత దినోత్సవం లో రాష్ట్ర సీఎంచంద్రబాబు నాయుడు చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని,తుఫాను కారణంగా చేనేత కార్మిక కుటుంబాలు ఆర్థికంగా నష్టపోయారని చేనేత కార్మిక కుటుంబాలకు ప్రతి కుటుంబానికి ఉచితంగా బియ్యం, నిత్యావసర వస్తువులు ఇవ్వాలని ప్రతి కుటుంబానికి రూ.25 వేలు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. చేనేత కుటుంబాలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని, జిల్లాలో బోగస్ సొసైటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చేనేత సొసైటీలకు చెల్లించవలసిన బకాయిలను తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో చేనేతల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోకపోతే జిల్లా వ్యాప్తంగా ఉన్న చేనేత కుటుంబాలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నాగేశ్వరరావు, మనోహర్ బాబు చేనేత రంగ కార్మికులు పాల్గొన్నారు.

రేపు చిన్నమండెంకు సీఎం రాక

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : ఈ నెల 12వ తేదీ అనగా బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు చిన్నమండెం మండలం, దేవగుడిపల్లిలో ఇల్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం బహిరంగ సభలో పాల్గొంటారని రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కావున ఈ కార్యక్రమానికి టిడిపి, కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

దత్తత అవగాహన 2025 గోడ పత్రికలు ఆవిష్కరణ

విశాలాంధ్ర-రాయచోటి: మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, అన్నమయ్య జిల్లా ఆధ్వర్యంలో సోమవారం పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో ఏడి సర్వే భరత్ కుమార్, ఎస్ డబ్ల్యూ ఎస్ లక్ష్మీపతి, డ్వామా పిడి వెంకటరత్నం, ఐసిడిఎస్ అధికారి హైమావతి జిల్లా అధికారులతో కలిసి జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు దత్తత అవగాహన కార్యక్రమాలు 2025 గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ దత్తత అవగాహన కార్య క్రమం 2025 కార్యక్రమంలో భాగంగా ప్రతి సంవత్సరం నవంబర్ మాసంలో జిల్లా, మండల, గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారి హైమావతి, ఏడి సర్వే భరత్ కుమార్, ఎస్ డబ్ల్యూఎస్ లక్ష్మీపతి, డ్వామా పిడి వెంకటరత్నం, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

శుభముహూర్తలంలో ప్రత్యేక పూజలతో గృహ ప్రవేశం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండల కేంద్రం రైల్వేస్టేషన్ రోడ్డు సూర్యనగర్ లోని శ్రీలక్ష్మినరసింహ కళ్యాణ్ మండపం సమీపంలోని శ్రీసంజీవ్ సాయి అపార్ట్మెంట్లో ఎడికి రామచంద్రయ్య సతీమణి అమ్మణ్ణమ్మ అద్వర్యంలో సోమవారం ఉదయం పూజారి బండాత్మకూరు సురేష్ శర్మ భక్తిశ్రద్ధలతో చేసిన ప్రత్యేక పూజలతో నూతన గృహ ప్రవేశం జరిగింది. సత్యనారాయణ స్వామిని విశేషంగా అలకరించి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి ఆశీర్వాదం పొందారు. నూతన గృహ ప్రవేశంలో ఎడికి శ్రీకాంత్, సతీమణి లక్ష్మిదేవి,అల్లుడు కాసుల ప్రసాద్,సతీమణి శిరీష, ఎడికి సురేష్, బంధువులు తిప్పన నాగభూషణం, గాలితొట్టి పెంచలయ్య, శీలం స్వామి, ఉపాధ్యాయులు మంద పాటి కృష్ణయ్య, బొడ్డబోయిన రాజగోపాల్, స్నేహితులు రిటైర్డ్ ఉద్యోగి వెంకటసుబ్బారెడ్డి, గిరిధర్, వంకర సుబ్రమణ్యం, విజయ్ కుమార్ రాజు, గోపాల్ రాజు, మహిళలు, మరియు అభిమానులు, శ్రేయోభిలాషులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అల్పహారం ఏర్పాటు చేశారు.నూతన గృహ ప్రవేశానికి అందరినీ ఆహ్వానించారు.

భక్తులతో కిట కిట లాడిన నాగ నాదేశ్వర కోన

స్వామిని దర్శనం చేసుకొని ఆశీస్సులు అందుకొన్న ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్

విశాలాంధ్ర-ఖాజీపేట : మండల పరిధిలోని పుల్లూరు పంచాయతీ పరిధి నాగ నాదేశ్వర కోనలో కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా భక్తులతో కిట కిట లాడింది. స్వామి దర్శనం కోసం జిల్లా నలుమూలల నుంచే కాకుండా పక్క జిల్లాల నుంచి కూడా భక్తులు అశేషంగా తరలి వచ్చారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ చైర్మన్ గంగవరం సూర్య సుమన్ రెడ్డి అన్నిఏర్పాట్లు ఏర్పాటు చేశారు. సిఐ వంశీధర్ పర్యవేక్షణలో మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్, మైదుకూరు రూరల్ సీఐ శివశంకర్, ఖాజీపేట సిఐ వంశీధర్లు తమ సిబ్బందితో కలిసి భక్తుల రాక పోకలపై పగడ్బందీగా వ్యవహరించారు.

వ్యవసాయ విధానంలో మార్పులు రావాలి :అర్చన

విశాలాంధ్ర-ఖాజీపేట : రైతులు చేస్తున్న వ్యవసాయ విధా నంలో మార్పులు రావాలని మండల వ్యవసాయ అధికారి నాగ అర్చన పేర్కొన్నారు.మండల పరిది లోని ఖాజీపేట యూనిట్ సుంకేసుల గ్రామంలో రైతు సాధికార సంస్థ ఏపీ కమ్యూనిటీ నేచరల్ ఫార్మింగ్ ప్రకృతి వ్యవ సాయ విభాగం సహకారంతో సోమవారం సుంకేసుల గ్రామ సంఘం2 పరిధిలో షణ్ముఖ లక్ష్మి బయో రీసెర్చ్ సెంటర్‌ను వ్యవసాయ అధికారి నాగ అర్చన, పక్రతి వ్యవసాయ ఫార్మర్ మాస్టర్ ట్రైనర్ రాద ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రాధ, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది శివనజమ్మ వీరన్న అంకన్న శ్రీదేవి రైతులు పాల్గొన్నారు.

ఎస్‌టియు కడప జిల్లా అధ్యక్షుడిగా సంగమేశ్వర రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప జిల్లా ఎస్.టి.యు అధ్యక్షుడిగా నర్రెడ్డి సంగమేశ్వర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వేంపల్లిలో నిర్వహించిన కడప జిల్లా 79వ సర్వసభ్య సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు రాబోయే రెండు సంవత్సరాలకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు, ఎన్నికల అధికారిగా నంద్యాల జిల్లా అధ్యక్షులు మౌలాలి, పరిశీలకులుగా రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి శివశంకర్ వ్యవహరించారు. తదుపరి సోమవారం కడప జిల్లా ఎస్టియు కార్యాలయంలో నూతన కార్యవర్గ వివరాలను రాష్ట్ర సంయుక్త అధ్యక్షులు సురేష్ బాబు ప్రకటించారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా కూసెట్టి పాలకొండయ్య, ఆర్థిక కార్యదర్శిగా సుబ్రమణ్యం, రాష్ట్ర కౌన్సిలర్లుగా మల్లు రఘునాథరెడ్డి, ఇలియస్ భాష,బాల గంగిరెడ్డి, గురుకుమార్, దాదా పీర్, ఎన్ వెంకటసుబ్బయ్య, చెన్నకేశవ రెడ్డి, రవిశంకర్ రెడ్డి, పెంచలయ్య, వెంకటేశ్వర బాబు, కుండా భాస్కర్, మస్తాన్, కృష్ణా రెడ్డి, వెంకట సుబ్బయ్య, జి.సి.యమ్ రెడ్డి, కరీం, వాకా చంద్ర శేఖర్, రవికేశవ్ రావు, పుల్ల య్య, చంద్ర హాస రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, జి శివారెడ్డి, అంగడి నాగేంద్ర, బాస్కర్ రెడ్డి. షేక్ మహబూబ్ బాషా, జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా ప్రతాప్ రెడ్డి పద్మాకర్, రమేష్, రాజా మహేశ్వర్ రెడ్డి, వెంకట రెడ్డి, శేఖర్ బాబు, అడిషనల్ జనరల్ సెక్రటరీలుగా ఎస్ ధర్మారెడ్డి, ఓబన్న, ప్రసాద్ బాబు, సుబ్రహ్మణ్యం, రామ్మోహన్, మునయ్య, పద్మనాభరావు, గురువయ్య, ఉపాధ్యక్షులుగా అన్వర్ బాషా, ఉపేంద్ర, శివరాం మునిబాబు ఓబులేసు, ఓబుల్ రెడ్డి, అబ్దుల్ వాజిద్, ఆది కృష్ణారెడ్డి, బాలరాజు, చంద్రశేఖర్, నరసింహారెడ్డి, జిల్లా సెక్రటరీలుగా ఇబ్రహీం, జనార్ధన్ రెడ్డి, లక్ష్మయ్య, మల్లేష్, సంజీవరెడ్డి తదితరులు నియమితులయ్యారు. సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సంగమేశ్వర్ రెడ్డి పాల కొండయ్య మాట్లాడుతూ విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారంలో పాఠశాలల బలోపేతంలో ఎస్‌టీయు కడప జిల్లా శాఖ పక్షన కృషి చేస్తామని తెలిపారు.

ఆహార ధాన్యాలు పంపిణీ చేసిన రాష్ట్ర టిడిపి నేత

విశాలాంధ్ర -ముద్దనూరు : మండలంలోని మంగపట్నం మానసిక వికలాంగుల కేంద్రంలో నెల రోజులకు సరిపడా బియ్యం, ఆహార ధాన్యాలను రాష్ట్ర టిడిపి న్యాయ కార్యవర్గ సభ్యుడు వెంపలాకు సూరి పెద్దిరాజు యాదవ్, సునీతల దంపతులు సోమవారం ఉదయం పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ అనాధ, మానసిక వికలాంగుల, వృద్ధాశ్రమాలలో గత నెల రోజుల నుండి ఆహార ధాన్యాలను, అన్నదానాలు, దుస్తులు పంపిణి చేయడం హర్షినియమన్నారు. ఇతరులకు ఆదర్శవంతంగా నిలిచిన సూర్య దంపతులకు అభినందనలు తెలుపుతూ కృతజ్ఞతలు తెలిపారు.

వైభవంగా నాగేశ్వరస్వామి గ్రామోత్సవం

విశాలాంధ్ర-చెన్నూరు : చెన్నూరులో ట్రంకురోడ్డులో వెలసిన శ్రీ లలితాంబిక సమేత నాగేశ్వరస్వామి దేవస్థానంలో కార్తీక మూడవ సోమవారం సందర్భంగా స్వామిఅమ్మ వార్లకు తెల్లవారుజాము నుండే ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వైభవంగా స్వామి కల్యాణం నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ వారు చేపట్టారు. అన్నప్రసాద వితరణ సాంబశివరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు.అనంతరం 3 గంటల నుండి వైభవంగా నాగేశ్వరస్వామి ఉత్సవ మూర్తులను పురవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. కోలాటం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. కమిటీ ఏర్పాటు చేశారు. సీఐ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పటిష్టబందోబస్తు ఏర్పాటు చేశారు. దాదాపుగా 500 మంది పోలీసులతో బందోబస్తును ఏర్పాటు చేశారు.

అశోక్ నగర్ లో సిమెంట్ రోడ్లు వేయాలి : శిలాస్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని అశోక్ నగర్ లో దశబ్దాలు గడుస్తున్న సిమెంట్ రోడ్డు వేయని కొన్ని వీధుల దుస్థితి ఇప్పటికీ ఉన్నాయని టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ బోనం శిలాస్ సోమవారం గ్రీవెన్స్‌లో కమిషనర్ మనోజ్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికీ అశోక్ నగర్ లోని కొన్ని వీధులలో సిమెంట్ రోడ్డుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

వైవీయులో అవకతవకలు జరగలేదు

- వైవీయు కుల సచివులు ఆచార్య పుత్తా పద్మ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : యోగివేమన విశ్వవిద్యాలయంలో వేతన చెల్లింపుల ప్రక్రియలో అవకతవకలు జరిగాయని వచ్చిన వార్తలు నిజం కాదని యోగి వేమన విశ్వవిద్యాలయ కుల సచివులు ఆచార్య పుత్తా పద్మ ఒక ప్రకటనలో తెలిపారు. బోధన బోధనేతర సిబ్బంది జీతాల చెల్లింపు ప్రక్రియను రిజిస్ట్రార్ కార్యాలయం నుండి ప్రారంభిస్తే అది మూడంచెలలో ప్రభుత్వ ట్రెజరీ కార్యాలయం ద్వారా రాష్ట్ర ఆర్థిక శాఖకు వెళుతుందన్నారు. ఇందులో ఎలాంటి అవకతవకలు జరిగే ఆస్కారం ఉండదని వివరించారు.

దాసరి కార్పొరేషన్ బోర్డు డైరెక్టర్‌గా ఆనంద్ కుమార్

విశాలాంధ్ర- గాలివీడు : రాష్ట్ర దాసరి కార్పొరేషన్ బోర్డు డైరెక్టర్‌గా మారువేణి ఆనంద్ కుమార్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గాలి వీడు మండలానికి చెందిన ఆనంద్ కుమార్ దశాబ్దాలుగా టీడీపీకి అందించిన సేవలను గుర్తించిన అధిష్టానం డైరెక్టర్ గా నియమించింది.

సమస్యలను పరిష్కరించండి - డిఆర్ఓ

శాలాంధ్ర-రాయచోటి: ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులను సంతృప్తి స్థాయిలో త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి మధు సూదన రావు అధికారులను ఆదేశించారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్లోని పిజి ఆర్ఎస్ హాలులో జిల్లా రెవెన్యూ అధికారి అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం-పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రతి అర్జీని నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలన్నారు.దీర్ఘకాలికంగా పెండింగ్ ఉన్నవి, సంక్లిష్టమైన అర్జీలను అలాగే వదిలిపెట్టకుండా నిర్ణయాత్మకమైన చర్యలు తీసుకోవాలని, బియాండ్ ఎస్ఎల్ఎలోకి వెళ్లకుండా ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను పరిష్కరించాలని తెలిపారు.ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదనరావు స్నాక్స్, వాటర్ బాటిల్స్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏడి సర్వేయర్ భరత్ కుమార్, జిఎస్ డబ్ల్యూ ఎస్ లక్ష్మీపతి, డ్వామా పిడి వెంకటరత్నం, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించండి - బీటీఏ

విశాలాంధ్ర -వీరబల్లి : అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పల్లం రామచంద్ర,రాష్ట్ర ఉపాధ్యక్షుడు అబ్దుల్ రజాక్,అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు రవిశంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ రోజు వారు వీరబల్లి మండలంలోని పలు పాఠశాలలో సభ్యత్వ నమోదును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పన్నెండో పీఆర్సీ ని వెంటనే నియమించాలని ,అందాకా ముప్పైశాతం ఐఆర్ ఇవ్వాలని పెండింగ్ డీఏలను మంజూరు చేయాలని గత ఐదు సంవత్సరాలు గా నిలుపుదల చేసిన సంపాదిత సెలవులను నగదుగా మార్చుకునే అవకాశాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. కస్తూరిభా గాంధీ బాలికా విద్యాలయ ఉపాధ్యాయినిలకు మినిమం టైమ్ స్కేల్ ని వర్తింపజేసి వారికి 010 పద్దుకింద జీతాలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏవీ రమణ ,జిల్లా ఉపాధ్యక్షుడు పగడతోట రవిశంకర్,జిల్లా ట్రెజరర్ గోపాల్ దాస్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.3.50 లక్షల విలువైప పరికరాలు అందించిన చింతా ప్రదీప్ కుమార్

విశాలాంధ్ర-ముద్దనూరు : రాజులగురువాయపల్లె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిల్లల సౌకర్యార్థం కొత్తగా వాటర్ కూలర్‌ను. విదేశాలలో స్థిరపడిన రాజులగురువాయపల్లె వాసి డాక్టర్ చింతా ప్రదీప్ కుమార్ రెడ్డి ఏర్పాటు చేశారు. రెండు కొత్త ట్యాంక్‌లను ఏర్పాటు చేసి ఆర్వో వాటర్ ప్లాంట్‌కు అనుసంధానం చేశారు. అలాగే పిల్లల భద్రతకోసం 24 కెమెరాలతో కూడిన సీసీటీవీ వ్యవస్థను ఏర్పాటు చేశారు. అలాగే పాఠశాలకు కావాల్సిన మరమ్మతులు కూడా చేశారు. డాక్టర్ చింతా ప్రదీప్ కుమార్ రెడ్డి పెద్ద మనసుతో 3లక్షల 50 వేల రూపాయలు వీటికోసం డొనేట్ చేశారు. ప్రదీప్ తల్లి చింత ఈశ్వరమ్మ రిబ్బన్ కట్ చేసి, పూజా కార్యక్రమం నిర్వహించి వాటిని ప్రారంభించారు భవిష్యత్తులో పిల్లల క్రీడా సామాగ్రి కొనుగోలుకు కూడా ముందుకొచ్చారు. గ్రామపెద్దల అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. గ్రామపెద్దలు చింతా చిన్నసిద్దారెడ్డి రాజుల శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ రాజుల శివ శంకర్ రెడ్డి,రాజుల నాగేంద్ర రెడ్డి, రాజుల సూర్యనారాయణ రెడ్డి, రమణ, చింతా రామకృష్ణారెడ్డి రాజుల రామచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాహితీ శిఖరం అందెశ్రీ ..ఆయన హఠాన్మరణం తీరని లోటు

విశాలాంధ్ర-మదనపల్లె: నిరక్షరాస్యుడైన పసుల కాపరి నుండి, తెలంగాణ రాష్ట్ర గీతం అందించే స్థాయికి ఎదిగిన గొప్ప సాహితీ శిఖరం మహాకవి అందెశ్రీ అని, భారతీయ అంబేద్కర్ సేన (బాస్) జాతీయ కన్వీనర్ పీటీయం శివప్రసాద్ కొనియాడారు. మహాకవి అందెశ్రీ హఠాన్మరణంపై సంతాపం వ్యక్తం చేస్తూ, బాస్ కార్యాల యంలో సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అందెశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శివప్రసాద్ మాట్లాడుతూ పశువులు మేపుతూ, నిర్మాణ రంగంలో కూలిగా పనిచేస్తూ శ్రమ సౌందర్యం నుండి, ప్రకృతి పలకరింపుల నుండి, జనం ఘోషల నుండి, జనం భాషల నుండి, కురుమ సద్దుల గజ్జల సవ్వడి నుండి సహజకవిగా మారారన్నారు. అందెశ్రీ మృతికి సంతాపం ప్రకటించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈకార్యక్రమంలో

విశ్రాంత ఎస్బీఐ ఉద్యోగి మంచూరి మారెప్ప, బాస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల మోహన్ లతోపాటు బాస్ నాయకులు సొన్నికంటి రెడ్డెప్ప, దేగాని రమణ, వై. గంగాధర్, బురుజు జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

రాచమల్లు ఆధ్వర్యంలో 5వ రోజు రిలే నిరాహార దీక్ష

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మునిసిపల్ ఎగ్జిబిషన్ కు సంబంధించి తెలుగుదేశం పార్టీకి చెందిన గుత్తేదారుడు సుమారు 1కోటి రూపాయలు ఎగవేసిన నేపథ్యంలో, తిరిగి ఆ డబ్బును మునిసిపల్ ఖజానాకు చెల్లించేవరకు చేస్తున్న దీక్షల్లో భాగంగా సోమవారం 5వ రోజు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన దళిత నాయకులు గోస మనోహర్ ఆధ్వర్యంలో దీక్ష ప్రారంభించడం జరిగినది. ఈ దీక్షకు సంఘీభావంగా మునిసిపల్ చైర్ పర్సన్ శ్రీమతి భీమునిపల్లి లక్ష్మీదేవి, కడప జిల్లా జడ్పీ వైస్ చైర్ పర్సన్ జేష్ఠది శారద, రాజుపాలెం మండల అధ్యక్షురాలు సాత్రి సలోమి మరియు వైసిపికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రానికి మదనపల్లె పేరునే కొనసాగించాలి

కులసంఘాలు ప్రముఖుల పేర్లు పెట్టాలనడం సహేతుకం కాదు

టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్

విశాలాంధ్ర-మదనపల్లె : నూతనంగా ఏర్పాటు కాబోతున్న మదనపల్లి జిల్లా కేంద్రానికి మదనపల్లి పేరునే కొనసాగించాలని టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె. వెంకటేష్ పేర్కొన్నారు. సోమవారం మదనపల్లె పట్టణం,నిమ్మనపల్లి కూడలిలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుండి మదనపల్లికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. అప్పట్లోనే మదనపల్లిలో సబ్ కలెక్టర్ కార్యాల యం,సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయం ఉండేవన్నారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఆరోగ్యవర్ధం మెడికల్ సెంటర్,అనిబిసెంట్ ఏర్పాటు చేసిన వంద సంవత్సరాల చరిత్ర కలిగిన బీటీ కళాశాల ఈ ప్రాంతానికి తలమానికంగా ఉన్నాయన్నారు.మదనపల్లి జిల్లా ఏర్పాటుకు సానుకూల సంకేతాలు రావడంతో పలు కుల సంఘాలు వారి కులానికి చెందిన ప్రసిద్ధిగాంచిన వారి పేర్లు పెట్టాలనడం సరైన నిర్ణయం కాదన్నారు.

పీలేరులో క్రికెట్ క్లబ్ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-పీలేరు: పీలేరులో క్రికెట్ క్లబ్ ఏర్పాటు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలని దళిత బహుజన విద్యార్థి విభాగం ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు బద్దె భానుప్రకాష్ ఆధ్వర్యంలో స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ యం.ప్రసాద్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు క్రీడా అవకాశలు కల్పించడం, స్థానిక ప్రతిభను గుర్తించిపీలేరు పట్టణంలో ఎంతో మంది యువత ఎంతో ఉత్సాహంతో ప్రతిభను కనబరుస్తూ క్రీడల్లో రాణిస్తున్నారని ఐతే కనీస సౌకర్యాలు, ప్రోత్సాహం కల్పించాలని కోరారు. పీలేరు పట్టణానికి ఒక క్రికెట్ క్లబ్ మంజూరు చేస్తే ఖచ్చితంగా పీలేరు పట్టణం నుంచి దేశ పేరు ప్రఖ్యాతలను ప్రపంచ వ్యాప్తంగా దసదిశల వ్యాప్తి చెందే విధంగా యువత క్రీడల్లో రాణిస్తారు.పీలేరు పట్టణంలో ప్రభుత్వం క్రికెట్ క్లబ్ ఏర్పాటు చేస్తే ప్రతిరోజు క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని మెరుగుపరుచుకుంటూ ముందుకు పోయే అవకాశాలున్నాయన్నారు. కార్యక్రమంలో క్రికెట్ క్రీడాకారులు మద్దెల వినోద్ కుమార్, మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్,ఎ.పి. యం.ఆర్.పి.యస్.జిల్లా అధ్యక్షులు వేలూరు గురునాథం, పీలేరు మండల అధ్యక్షులు సద్దల రామచంద్ర,వాసు తదితరులు పాల్గొన్నారు

దేశాభివృద్ధి యువత ధ్యేయం కావాలి- సినీ నటుడు ఆలీ

విశాలాంధ్ర- పీలేరు: భారత దేశ అభివృద్ధి యువత ధ్యేయం కావాలని ప్రముఖ సినీ నటుడు ఆలీ అన్నారు. కడపలో జరిగిన అమీన్ పీర్ పెద్దదర్గా ఉత్సవాలకు హాజరైన సినీ నటుడు ఆలీని పీలేరు నియోజకవర్గానికి చెందిన మైనారిటీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశాన్ని ప్రేమించాలని, భారతదేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పాలన్నారు. సర్వ మతాల సమాహారంగా విరాజిల్లుతున్న మన దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని, ముఖ్యంగా సామరస్యాన్ని, సోదర భావాన్ని అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్,కేంద్ర ఉక్కు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ అలీ భాయ్, నాయకులు ఆబీద్, కాలేషా,జాకీర్, అమిన్ పీర్, సమీ, ఇమ్రాన్, యూసుఫ్, హరిప్రసాద్ రెడ్డి, రమణ, మణి తదితరులు పాల్గొన్నారు.

మిట్స్‌లో ఘనంగా ఎంట్రప్రెన్యూర్షిప్ డే

విశాలాంధ్ర-మదనపల్లె: మిట్స్‌లో స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ వారు ఈడి సెల్, సాక్ వారి ఎంట్రప్రెన్యూర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎంట్రప్రెన్యూర్షిప్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా క్విక్ హైర్ ఫౌండర్, పి.వి హేమంత్ కుమార్, స్కూల్ ఆఫ్ స్టార్ట్అప్స్ విభాగాధిపతి రౌనక్ ముస్తఫా ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పి.వి హేమంత్ కుమార్ మాట్లాడుతూ ఎంట్రప్రెన్యూర్షిప్ అనేది దేశ ఆర్థికాభివృద్ధికి కీలకమైన అంశం అని, విద్యార్థులు ఉపాధి పొందేవారిగా కాకుండా, ఉపాధి కల్పించే వారిగా ఎదగాలన్నారు. స్కూల్ అఫ్ స్టార్ట్అప్స్ విభాగాధిపతి రౌనక్ ముస్తఫా మాట్లాడుతూ స్టార్ట్అప్‌లు దేశ ఆర్థికాభివృద్ధికి నూతన శక్తి. విద్యా ర్థులు ఆవిష్కరణాత్మక ఆలోచనలతో ముందుకు రావాలి, వాటిని ప్రాక్టికల్‌గా అమలు చేయడం నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రామనాథన్, డీన్ స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ డాక్టర్ భానుశ్రీ రెడ్డి, సాక్ కో ఆర్డినేటర్ డాక్టర్ జి. రెడ్డి హేమంతా, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కేవీ గీత దేవి, కో ఆర్డినేటర్ డాక్టర్ కె. శిరీష, విద్యార్థులు పాల్గొన్నారు..

టిప్పు సుల్తాన్ గొప్ప దేశభక్తుడు

విశాలాంధ్ర-మదనపల్లె: మాతృభూమి రక్షణ కోసం, బ్రిటిష్ వారిని చెండాడుతూ, యుద్ధ రంగంలో కన్నుమూసిన ప్రథమ స్వదేశీ యోధుడు టిపూ సుల్తాన్ గొప్ప దేశభక్తుడని, విడుదలై చిరుతైగల్ కట్చి (వీసీకే పార్టీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీయం శివప్రసాద్ కొనియాడారు. టిపూ సుల్తాన్ జయంతిని పురస్కరించుకొని స్థానిక బెంగళూరు రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద వీసీకే పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా టిపూ సుల్తాన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం శివప్రసాద్ మాట్లాడుతూ మాతృభూమి నుండి బ్రిటీషర్లను తరిమికొట్టేందుకు పోరుబాటను ఎన్నుకున్న టిపూ సుల్తాన్, జాతీయ భావనలతో స్వదేశీ పాలకుల ఐక్య సంఘటన నిర్మించేందుకు ప్రయత్నించారని చెప్పారు. ఈకార్యక్రమంలో కర్ణాటక నేత రమేష్, వీసీకే పార్టీ రాష్ట్ర కార్యదర్శి ముత్యాల మోహన్, స్థానిక నాయకులు తెట్టు శ్రీనివాసులు, తలారి కృష్ణ, బురుజు రెడ్డిప్రసాద్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎంకు సమస్యలు పరిష్కారం :కలప రవి

విశాలాంధ్ర-పీలేరు: ఏపీ డిప్యూటీ సీఎం అటవీశాఖ పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ తిరుపతి చిత్తూరు జిల్లాల పర్యటన సందర్భంగా వైసీపీ నేతలు పవన్ కళ్యాణ్ సినిమా షూటింగులకు వచ్చి వెళ్తున్నట్లు ఫ్లైట్లో ప్రయాణం చేస్తున్నాడని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి పీలేరు ఏఎంసి డైరెక్టర్ కలపరవి సోమవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం,అభివృద్ధి అంటూ పరితపిస్తున్న కృషి చేస్తున్న ఉమ్మడి కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న డిప్యూటీ సీఎంను పవన్ కళ్యాణ్ విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పవన్‌పై అవాకులు చవాకులు పేలిస్తే చేతకాని మాటలతో విమర్శలు చేస్తే చెట్టుపరమైన చర్యలు తీసుకుంటామని ఘాటుగా హెచ్చరించాడు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ గోళ్ళ కిషోర్ నాయుడు పీలేరు జనసేన మండల కార్యదర్శి రాజేష్ చిరంజీవి యువత అధ్యక్షులు మణి జనసేన నేతలు గాలి మహేష్ పాల్గొన్నారు.

మాలమహానాడు రాష్ట్ర మహాసభ కరపత్రాలు ఆవిష్కరణ

విశాలాంధ్ర-పీలేరు: మాలమహానాడు రాష్ట్ర మహాసభను విజయవంతం చేయా లని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ పిలుపునిచ్చారు.చిత్తూరు అన్నమయ్య జిల్లాల మాలమహానాడు కార్యకర్తలు నాయకులు కలసికట్టుగా పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సత్తా చాటాలని ఈ నెల నవంబర్ 16 ఆదివారం అన్నమయ్య జిల్లా మదనపల్లిలో సీఎస్ఐ, జేసీఎం కమ్యూనిటి హాలులో జరిగే మాలమహానాడు రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలనిపీలేరు మాలమహానాడు మండల ప్రచార కార్యదర్శి పులిచెర్ల నాగేంద్ర ఆధ్వర్యంలో నాలేవాండ్లపల్లి ఎస్సీ కాలనీలో కరపత్రాలను ఆవిష్కరించారు కార్యక్రమంలో నాగరాజు, భాస్కర్,రాజు, హరి క్రిష్ణ, ప్రసాద్, హేమంత్ కుమార్, మణి, శేఖర్, రెడ్డి, విజయ్, సోమక్క, చిట్టెమ్మ, ఎర్రమ్మ,భారతి, చిన్నక్క, తదితరులు పాల్గొన్నారు.

పరిపాలన విధానంపై ట్రైనీ ఐఏఎస్‌లు మండలంలో పర్యటన

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : గ్రామ పరిపాలన అధికారులు అధికారుల పని విధానం పై ఐ ఏ ఎస్ తన్మై ,హర్షవర్ధన్, తరుణ్ కుమార్ యాదవ్, హర్ష బాధై, డి ఆనంద్, లు సోమవారం మండలంలోని బి.ఎర్రగుడి కోనంపేట గ్రామాలలో పర్యటించి ఆయా గ్రామ అధికారులపై పరిపాలన విధానంపై ఆరాధించారు. రెవెన్యూ భూ సమస్యలు గ్రామాల అభివృద్ధి పై ఆయా గ్రామా అధికారులపై అడిగి తెలుసుకున్నారు.కోనంపేట ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి ఆసుపత్రిలోని రోగులు చికిత్సలు పరిసరాలు ఆరోగ్య విధి విధానాలపై ఆరాధించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం ఏర్పాటు చేసిన అధికారుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి అధికారి గ్రామ సుపరిపాలన గ్రామాల అభివృద్ధి ఆయా గ్రామ సమస్యలు గురించి ఒక అధికారిని ద్వారా అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రెవెన్యూ, భూ సమస్యలు గ్రామాలలోని సమస్యలు , ఆరా తీశారు. ఒక అధికారం గురించి వారి పరిపాలన విధానం గురించి అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రెడ్డయ్య , ఈవోపిఆర్డి ఉషారాణి ,పంచాయతీ సెక్రెటరీ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విమర్శలు మానుకొని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి :ఇర్ఫాన్ భాష

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అధికార, ప్రతిపక్ష పార్టీ నేతలు ఒకరిపై ఒకరు విమర్శలు మానుకొని ప్రజా సమస్యలు, అభివృద్ధిపై దృష్టి సారించాలని కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఇర్ఫాన్ భాష పేర్కొన్నారు. సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇర్ఫాన్ భాష మాట్లాడుతూ ప్రొద్దుటూరులో ప్రజా సమస్యలు, అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా అధికార, ప్రతిపక్ష పార్టీ నేతలు మట్కా, జూదం, క్రికెట్ బెట్టింగ్, క్యాషినో అంటూ విమర్శలు చేసుకోవ డంలోనే కాలం వెళ్లిబుచ్చుతున్నారన్నారు. ఇప్పటికైనా సిగ్గు, శరం ఉంటే అధికార ప్రతిపక్ష పార్టీల నేతలు అసాంఘిక కార్యకలాపాల గురించి ప్రక్కన పెట్టి ప్రజా సమస్యలు అభివృద్ధిపై దృష్టి సారించాలని హితవు పలికారు.

కరణం వారి పల్లె స్కూలు అభివృద్ధిని చూసి అభినందించిన మంత్రి నారా లోకేష్

విశాలాంధ్ర -కలసపాడు: మండలంలోని కరణం వారి పల్లె పాఠశాల అభివృద్ధిని చూసి మంత్రి నారా లోకేష్ సోమవారం తన ట్విట్టర్ ద్వారా ఆ పాఠశాల ఉపాధ్యాయుడు గానుగపెంట రమణారెడ్డిని అభినందించాడు. కర్ణవారిపల్లె పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న రాష్ట్ర ఉత్తమ అవార్డు గ్రహీత గానుగపెంట రమణారెడ్డి ఆ పాఠశాలలో చేరినప్పటికి కేవలం ముగ్గురు విద్యార్థులు ఉన్నారు. నెల గడవకముందే విద్యార్థుల సంఖ్య 26మందికి పెంచడంపై లోకేష్ గానుగపెంట రమణారెడ్డిని అభినందించారు.

నవంబర్ 14నుండి 20వరకు గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని రామేశ్వరం బాల బాలికల గ్రంథాలయంలో నవంబర్ 14వ తేదీ నుండి 20వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించబడుతుందని గ్రంథాలయ అధికారి ఎన్.ఉమాదేవి తెలిపారు. 14వ తేదీ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపట ఆవిష్కరణ, 15వ తేదీ, పుస్తక ప్రదర్శన, 16వ తేదీ వ్యాసరచన పోటీలు, 17వ తేదీ చిత్రలేఖనం పోటీలు, 18వ తేదీ సెమినార్ మరియు వివిధ కార్యక్రమాలు, 19వ తేదీ ఇందిరా గాంధీ చిత్రపటావిష్కరణ, 20వ తేదీ బహుమతి ప్రధానం వుంటుందన్నారు.

కూటమి ప్రభుత్వంపై విషం చిమ్ముతున్న ప్రతిపక్షం

- పారిశ్రామికవేత్తలను బెదిరిస్తూ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు
- ఏపీ బ్రాండ్ నిలబెట్టేలా 'బాబు' పాలన
- టిడిపి జిల్లా అధ్యక్షులు, పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ జీర్ణించుకోలేక ప్రతిపక్ష వైసిపి విషయం చిమ్ముతుందని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి విమర్శించారు. సోమవారం ద్వారకా నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వైసిపి అధికారంలో ఉన్నప్పుడు లిక్కర్, ఇసుక, మట్టి మాఫియాకు పాల్పడి 11 సీట్లకు పరిమితమైందని తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం సుపరిపాలన కొనసాగిస్తుందని చెప్పారు. ఇప్పుడిప్పుడే అప్పుల నుంచి రాష్ట్రం బయటపడుతూ ఉందని పేర్కొన్నారు. గూగుల్ డేటా సెంటర్, రిఫైనరీ పెట్టుబడులు, విశాఖలో మిట్టల్ ఉక్కు పరిశ్రమ, సిఐఐ సదస్సులో పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారని తెలిపారు. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక హక్కుగా రూపు దిద్దుతున్నారని చెప్పారు. పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. కృష్ణా జలాలను తమిళనాడు వరకు తీసుకువెళుతున్నామని తెలిపారు. జిఎన్ ఎస్ ఎస్ పూర్తి చేస్తామని, 2027 నాటికి పోలవరం పూర్తవుతుందని చెప్పారు. దీని ద్వారా కృష్ణా జలాలను రాయలసీమకు, గోదావరి జలాలు కృష్ణా బేసిన్ కు అందిస్తారని పేర్కొన్నారు. గ్రీన్ ఎనర్జీ రంగంలో 20వేల మెగావాట్ల విద్యుత్తు రాయలసీమ, ప్రకాశం, విశాఖలో పెట్టుబడులు పెట్టనున్నారని తెలిపారు. మన రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలకు విద్యుత్తును అమ్మే స్థాయికి వెళతామని చెప్పారు. సంపదను సృష్టించడం ద్వారా ప్రభుత్వానికి పన్నులు వచ్చి ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు. 20లక్షల ఉద్యోగాల కల్పన సాగుతూ ఉందని తెలిపారు. సంక్షేమ పథకాలు దశలవారీగా అమలు చేస్తూ ఉన్నారని చెప్పారు. మౌలిక వసతులు కల్పన కోసం రుణాలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం పూర్వోదయ పథకాన్ని మన రాష్ట్రంలో అమలు చేస్తూ ఉందని తెలిపారు. దీని ద్వారా రాష్ట్రానికి నిధులు వస్తాయని చెప్పారు. ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతున్నట్లు పేర్కొన్నారు. మొంథా తుఫాను నష్టాన్ని టెక్నాలజీ ద్వారా నివారించగలిగామని తెలిపారు. ఎన్నికలను వైసిపి తన పార్టీ ఎన్నికలుగా మార్చేసిందని విమర్శించారు. ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసిన జగన్ కు బుద్ధి రాలేదని చెప్పారు. చంద్రబాబు నాయుడు హైదరాబాదు నుంచి పాలన చేస్తున్నారని గతంలో గగ్గోలు పెట్టిన జగన్ ఇప్పుడు ఏ రాష్ట్రంలో ఉన్నారని ప్రశ్నించారు. జగన్ ఆత్మావలోకన చేసుకోవాలని హితవు పలికారు. చంద్రబాబు పాలన వల్ల రాష్ట్రానికి బ్రాండ్ ఇమేజ్ క్రియేట్ అవుతుందని పేర్కొన్నారు. ఉపాధి, ఉద్యోగాలు, జీవన భృతి లభిస్తుందని తెలిపారు. వైసిపి విష ప్రచారాన్ని ప్రజలు నమ్మే స్థితిలో లేరని స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో రూ.4 వేలు పెన్షన్ ఇస్తున్నామని పేర్కొన్నారు. తల్లికి వందనం పేరుతో రూ.15వేలు ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు అమలు అవుతుందని చెప్పారు. జగన్ ప్రభుత్వంలో సంపద లేకుండా ఆదాయాన్ని నాశనం చేశారని విమర్శించారు. జిల్లాలో ఉక్కు పరిశ్రమ పనులు కొనసాగుతూ ఉన్నాయని పేర్కొన్నారు. ప్రాజెక్టులలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయని తెలిపారు. నిధులు సమకూరుతూ ఉన్నాయని చెప్పారు. ఎంఎస్ ఎం యూనిట్ గా కొప్పర్తి అభివృద్ధిలో ముందుకు పోతుందని పేర్కొన్నారు. పారిశ్రామికవేత్తలను భయభ్రాంతులకు గురిచేసి ఏపీ బ్రాండ్ ఇమేజ్ను దెబ్బతీయొద్దని హితోపలికారు. అవి నీతిలో పుట్టిన పార్టీ వైసిపి అని విమర్శించారు. టిడిపిని ప్రజలు ఆశీర్వదిస్తున్నారని తెలిపారు.

అందెశ్రీ మరణం గేయ కవిత్వానికి తీరని లోటు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: సహజ కవి, శ్రామిక జీవి, అక్షరాలు నేర్వని అపర సారస్వత మూర్తి అందెశ్రీ మరణం గేయ సాహిత్యానికి తీరని లోటు అని అభ్యుదయ రచయితల సంఘం కడప జిల్లా అధ్యక్షులు ఆచార్య ఎన్.ఈశ్వర రెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ తుమ్మలూరు సురేష్ బాబు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తాను తెలుగు విశ్వవిద్యాలయంలో పనిచేసే కాలంలో అనేక సార్లు అందెశ్రీ గారితో కలిసి మాట్లాడుకునే అవకాశం లభించింది. ఆహ్లాదకరంగా మాట్లాడుకోవడం, అడిగిన వెంటనే పాట పాడేయడం, మాట్లాడుకుంటూ వెళ్లి క్యాంటీన్లో చాయ్ తాగడం ఇప్పటికీ జ్ఞాపకాల దొంతర్లలో సజీవంగా ఉన్నాయని ఆచార్య ఈశ్వర్ రెడ్డి తెలిపారు. మాయమైపోతున్న డమ్మా మనిషి అనే పాటతో ప్రపంచానికి కొత్త సందేశాన్నిచ్చిన అందెశ్రీ మానవీయత వైపు నిలబడి గానం చేశాడన్నారు. పేదరికం, నిరుద్యోగం ప్రతిభను ఆప లేవని నిరూపించిన మహా మనిషి, మాన వీవ కవి అందెశ్రీకి జేజేలు పలుకుతూ, కన్నీటి నివాళులు అర్పిస్తున్నామన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను.

నీట్‌లో సత్తాచాటిన విద్యార్థిని

విశాలాంధ్ర-సిద్దవటం: మండలంలోని మాచు పల్లి గ్రామానికి చెందిన గజ్జలసీతమ్మగారి లక్ష్మీ ప్రసన్న నీట్‌లో సత్తాచాటి ఎంబిబిఎస్‌లో సీ టు సాధించినట్లు ఆమె తల్లిదండ్రులు గజ్జలసీతమ్మగారి చంద్రారెడ్డి, శ్రీకళలు సంతోషం వ్యక్తం చేశారు. మాచుపల్లిలో సోమవారం వారు మాట్లాడుతూ గత ఏడాది తమ కుమార్తె నెల్లూరు నారాయణ కళాశాలలో లాంగ్ టర్మ్ కోచింగ్ పొందిందన్నారు. ఈ ఏడాదిలో జరిగిన నీట్ పరీక్ష రాసిందన్నారు. నీట్ లో 473 మార్కులు సాధించి 3072ర్యాంకును సాధించి పుత్తూరు అన్నాగౌరి కళాశాలలో కన్వీనర్ కోటా కింద ఎంబిబిఎస్ సీటు పొందిందన్నారు.

అందరికీ అందుబాటులో ఆర్ఎస్ఆర్ క్రికెట్ అకాడమీ

- ఎమ్మెల్యే మాధవరెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: క్రికెట్ అందరికీ అందుబాటులో ఉండే విధంగా 19 డివిజన్ ఇంచార్జ్ రంజిత్ తీసుకురావడం శుభపరిణామమని ఎమ్మెల్యే మాదిరెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, క్రికెట్ చైర్మన్ శ్రవణ్ రాజ్ రెడ్డి లు అన్నారు. సోమవారం పిఎఫ్ ఆఫీస్ ఎదురు సందులో ఆర్ఎస్ఆర్ క్రికెట్ అకాడమీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రికెట్ అనేది ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద ఆటని ఇటీవల భారతదేశం గర్వించదగ్గ ఈ విధంగా మహిళ జట్టు విజయం సాధించి అందులో భాగంగా శ్రీచరని జిల్లా ఆమె కావడం సంతోష్ దగ్గర విషయం అన్నారు. శ్రీ చరణ్ నిన్నటి వరకు ఎవరికీ తెలియని ఆమెని నేడు జాతీయస్థాయిలో గుర్తింపు రావడానికి కారణం క్రికెట్ ఆట అని తెలిపారు. ఇక్కడ ఏర్పాటుచేసిన ఆర్ఎస్సార్ క్రికెట్ అకాడమీ నుంచి ఎంతోమంది ఆటలు ఆడి రాష్ట్రస్థాయి జాతీయస్థాయి లో నుంచి ప్రతిభ కనబరచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ సా ఆర్ఎస్ ఆర్ క్రికెట్ సరే అకాడమీ ఫౌండర్ రంజిత్, డివిజన్ ఇంచార్జి రాణి, టిడిపి నగర అధ్యక్షులు మన్సూర్ అలీ ఖాన్, కార్పొరేటర్ సూర్యనారాయణ, కార్పొరేటర్ సుబ్బారెడ్డి, బోనం శిలాసు, వలిసిగాండ్ల సుబ్బరాయుడు, పాల్కొండ ఆలయ చైర్మన్ రెడ్డయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

సోమేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాస శోభ

- స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే అరవ శ్రీధర్

విశాలాంధ్ర-చిట్వేలు: హర హర మహాదేవ శంభో శంకర అంటూ భక్తులు పరవశించిపోయారు. మూడవ సోమవారం, పురస్కరించుకుని చిట్వేలి మండల కేంద్రంలోని భువనేశ్వరి శ్యామలాంబ సమేత సోమేశ్వర స్వామి, శివాలయంలో స్వామివారికి రుద్రాభిషేకం, పంచామృత అభిషేకం, విశేష పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే అరవ శ్రీధర్, చిట్వేలి మండలం జనసేన నాయకులు మాదాసు నరసింహ, జన సైనికులతో కలిసి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ నిర్వాహకులు స్వాగతం పలికి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేకి శాలువాలు కప్పి ఆలయ మర్యాదలతో తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయానికి విచ్చేసే భక్తులకు తీర్థప్రసాదాల వినియోగాన్ని ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేశారు. శివ ప్రసాద్ రాజు, బొంతల నాగేష్, మద్దూరు మన్మథ, నాయన గోపాల్, చంద్ర, మాదాసు శివ, పవన్ రాజు, సురేంద్ర, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా స్టేట్ డైరెక్టర్ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-సిద్దవటం: నేడు తాడేపల్లి అన్నపూర్ణ కన్వెన్షన్ హాల్లో అంగరంగ వైభవంగా జరిగిన ఏపీ స్టేట్ నూర్ భాషా /దూదేకుల వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవం టిడిపి నాయకులు వారి కుటుంబ సభ్యుల కేరింతలు మధ్య కోలాహలంగా అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూర్ భాషా దూదేకుల వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కె.నాగుల్ మీరా డాక్టర్ నాగూరు వీరభద్రుడు గారితో కలిపి 15 మంది డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లోని కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు మామింద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయబోమని, రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు కృషి ఎప్పటిలాగే చేస్తామని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గౌరవ సలహాదారు, మాజీ శాసనమండలి చైర్మన్, ఎమ్మెల్సీ మహమ్మద్ షరీఫ్ విజయవాడ వెస్ట్ ఎంపీ కేశినేని చిన్ని పాల్గొన్నారు. సిద్ధవటం మండలంలోని పలువురు తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, స్టేట్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు కుటుంబ సభ్యులు, వీరి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ పాఠశాల నిర్మాణం కోసం నాయకులను మొహరించిన ముస్లిం మహిళలు

విశాలాంధ్ర-చిట్వేలి: చిట్వేలి జెండామాను వీధి లో తరతరాలుగా చుట్టూ నివసిస్తున్న ముస్లిం కుటుంబాల ఉపయోగించుకునేలా గతంలో మరుగుదొడ్లు నిర్మించడం జరిగింది అది కాలక్రమేనా నిరుపయోగంగా మారడం చేత ఆ స్థలాన్ని ఉర్దూ పాఠశాల, అంగన్వాడి కేంద్రం నిర్మిస్తే ముస్లిం సమాజ అభివృద్ధి బాగుంటుందనే ఉద్దేశంతో 2018 వ సంవత్సరంలో 300కు పైగా నివసిస్తున్నా ముస్లిం కుటుంబాల ప్రజలు పంచాయతీ వారికి విన్నవించుకోవడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించి తీర్మానం చేసి ఆమోదం కూడా వ్యక్తం చేసి సర్వ శిక్ష అభియాన్ వారికి పాఠశాల నిర్మాణం కొరకు వినియోగించుకోగలరని రెజల్యూషన్ జారీ చేయడం జరిగింది .పంచాయతీ వారి సానుకూల స్పందనకు సంతోషం వ్యక్తం చేసి నిధులు మంజూరు అవుతాయి అనే ఆశలతో ముస్లిం కుటుంబాలు ఎదురుచూస్తూ వస్తున్నారు, ఇంతలోనే ఆ స్థలంలో పంచాయతీ వారు ఇతర కట్టడాలు చేయడానికి ఆ ప్రదేశాన్ని శుభ్రపరచడం చుట్టూ నివసిస్తున్న ముస్లిం కుటుంబాలకు నిరాశపరిచింది. ముస్లిం సంక్షేమ సంఘాలు కలిసి రెండు రోజుల క్రితం సదరు స్థలంలో ఉర్దూ పాఠశాల/ అంగన్వాడి కేంద్రం నిర్మాణానికి సహకరించి ముస్లిం సమాజ ఉన్నతికి తోడ్పడాలని రిప్రజెంటేషన్ గ్రామపంచాయతీ వారికి ఎమ్మార్వో గారికి మరియు ఎండిఓ గారికి వినతి పత్రం అందించడం జరిగింది. ఈరోజు సంఘటనా స్థలానికి వచ్చిన నాయకులను చుట్టూ ఉన్న ముస్లిం సోదరులు! మహిళలు, విద్యార్థినీ విద్యార్థులు గుమికూడి సుమారు 150 కుటుంబాలు చుట్టూ నివసిస్తున్న ఈ ప్రదేశంలో ఉర్దూ పాఠశాల మరియు అంగన్వాడి కేంద్ర నిర్మాణం కాని చేపడితే అభివృద్ధి బాగుంటుందని పక్కన ఉన్న మదరసాలో 110 మంది విద్యార్థినిలు 70 మంది విద్యార్థులు విద్యను అభ్యసించడానికి వస్తున్నారని, అదేవిధంగా ఉర్దూ పాఠశాలకు 80 మందికి పైగా విద్యార్థులు వచ్చే అవకాశం ఉందని, భవిష్యత్తులో పదవ తరగతి వరకు కూడా నిర్మించే అవకాశాలు మెండుగా ఉంటాయని, చాలా మంది పేద కుటుంబాలు రోజురోజుకు విపరీతంగా పెరుగుతున్న రోడ్డులో విపరీత వేగంతో వెళ్లే వాహనాల ట్రాఫిక్ కు భయపడి కాలి బాటన తమ చిన్నారులను ప్రస్తుతం దూరంగా ఉన్న పాఠశాలకు పంపించుకోలేక, ఫీజుల భారం మోయలేని పరిస్థితిలో ఉన్నా కూడా నానా ఇబ్బందులు పడుతూ ప్రైవేటు పాఠశాలలకు వ్యాన్ లలో పంపిస్తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సదరు స్థలాన్ని సందర్శించిన మండల టిడిపి యువ నాయకులు రాజుగుంట నరసింహ, ఉప్పలపాటి శివశంకర్ రాజు, జనసేన నాయకులు మాదాసు నరసింహ జరిగిన విషయాలను కూలంకుషంగా పరిశీలించి వీలైనంత త్వరలో నిధులు మంజూరు అయ్యేలా చేసి ఆ ప్రదేశంలో పాఠశాల నిర్మాణం చేపట్టి ముస్లిం కుటుంబాల విద్యార్థుల ఉన్నతికి తోడ్పాటు అందిస్తామని తమ కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధి కొరకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తారని గతంలో చెప్పిన మాట ప్రకారం చిట్వేలి ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్సవ చేసిన విధంగా ముస్లింల కొరకు షాది ఖానా సంపూర్ణంగా పూర్తి చేసి, అదేవిధంగా ఈద్గా మైదానంలో ఇరుకుగా ఉన్న ప్రార్థనా మందిరాన్ని విస్తరింప చేయడానికి కూడా తమ వంతు సహకారం అందిస్తామని తెలియజేశారు. తదనంతరం కార్తీక సోమవారం సందర్భంగా శివాలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే ని ముస్లిం సోదరులు కలిసి వినతి పత్రం అందించడం జరిగింది. సానుకూలంగా స్పందించిన నాయకులు, త్వరితగతిన పనులు చేపడతామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మరియు నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి లకు ముస్లిం కుటుంబాలు కృతజ్ఞతలు తెలియజేశారు.

మృత్యుంజయేశ్వర ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్: నగరంలోని మృత్యుంజయ కుంట శివాలయంలో కార్తీక మాసం పురస్కరించుకొని కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి సోమవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహింప చేసి, స్వామివారిని దర్శించి, అర్చకుల నుండి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం ఆలయం ధ్వజస్తంభం వద్ద కార్తీక దీపం, ఆకాశ దీపాన్ని వెలిగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్తీక మాసంలో భోళా శంకరుడు భక్తుల కోర్కెలు నెరవేర్చడంతో పాటు శాంతి, శుభం, ఆధ్యాత్మిక బలం ప్రసాదిస్తారని అన్నారు. పరమేశ్వరుని కృప ప్రజలకు కలగాలని ఆకాంక్షించారు.